ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 2ND FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 302 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 2 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 302 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బంగారం ధర ఒక్కరోజే భారీగా పతనం, వెండి షాక్!





# తయారీకి ఊతం..

### వికసిత్ భారత్ లక్ష్యంగా కీలక రంగాలపై దృష్టి
### ట్రంప్ సుంకాల పోటును తట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు

న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ఆర్థిక వృద్ధికి బాటలు వేయటంతో పాటు దేశీయంగా తయారీ రంగానికి ఊతమిచ్చే విధంగా ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటుతో అల్లాడిపోతున్న రంగాలను అదుకునేందుకు బడ్జెట్‌లో మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. తయారీ రంగాన్ని పరుగులు పెట్టించి 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు రేర్ ఎర్త్ మాగ్నెట్స్, సెమీకండక్టర్ చిప్స్, టెక్స్‌టైల్, బయో ఫార్మా, ఎలక్ష?ట్రనిక్ ఉపకరణాల విడిభాగాల తయారీ, రసాయనాలు, క్యాపిటల్ గూడ్స్ వంటి ఏడు రంగాలను వ్యూహాత్మక ప్రాధాన్యతా రంగాలుగా ప్రకటించారు. ఇందులో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్, సెమీకండక్టర్ చిప్స్ ఇప్పటికే చైనా ఆంక్షలతో అల్లాడిపోతున్నాయి. ఇక టెక్స్‌టైల్స్ గురించైతే చెప్పాల్సిన పనే లేదు. ట్రంప్ సుంకాల పోటుతో టెక్స్‌టైల్ ఎగుమతులు ఇప్పటికే నీరసించాయి. ఈ ఏడు రంగాలను పరుగులు పెట్టించడం ద్వారా ఆత్మ నిర్భరత సాధించాలన్నది మోదీ సర్కార్ లక్ష్యంగా కనిపిస్తోంది. భవిష్యత్ అవసరాలు, ఎగుమతి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని బయో ఫార్మా అభివృద్ధికి రూ.10,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడం దేశీయ ఫార్మా రంగానికి



## ముగిసిన మేడారం జాతర



తెలంగాణ కుంభమేళాగా, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా విశేష ఖ్యాతి గడించిన మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతర నేటితో, ముగిసింది.వనం వీడి జనంలోకి వచ్చి గద్దెలపై కొలువై మూడురోజుల పాటు భక్తుల పూజలందుకున్న వరాల తల్లులు తిరిగి వన ప్రవేశం చేశారు. భక్తుల జయజయధ్వానాల మధ్య గిరిజన పూజారులు సమ్మక్కతల్లిని వన ప్రవేశం చేయించారు. శనివారం రాత్రి ఈ వేడుక నిర్వహించగా.. సమ్మక్క తల్లిని సాగనంపే క్రతువులో గిరిజన సంగీత వాయిద్యాల చప్పుళ్లకు, కొమ్ముబూరల శబ్దాలకు భక్తులు తన్మయత్వంతో నృత్యాలు చేశారు. శివసత్తులు పూనకాలతో మేడారం ఊగిపోయింది. గద్దెలపైమూడురోజులుగా పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను

## ఒక్కసారిగా మైన్ కూలడంతో
# 200 మంది కార్మికులు మృతి



తూర్పు కాంగోలో స్మార్ట్‌ఫోన్ల తయారీలో వాడే అరుదైన ఖనిజం కోసం జరుగుతున్న అన్వేషణ పెను విషాదాన్ని మిగిల్చింది. రుబాయా ప్రాంతంలోని ఒక కోల్టన్ (జశీశ్రీఖఅ) గని ఒక్కసారిగా కుప్పకూలడంతో సుమారు 200 మంది కార్మికులు గనిలోనే సమాధి అయ్యారు. గనిలోనే కలిసిపోయిన 200 ప్రాణాలు ఆఫ్రికా దేశమైన కాంగోలోని రుబాయా ప్రాంతంలో అరుదైన ఖనిజాల వెలికితీత కోసం కార్మికులు భూగర్భంలోకి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల తయారీలో కీలకమైన కోల్టన్ (జశీశ్రీఖఅ) అనే లోహం కోసం గనిలో తవ్వకాలు జరుపుతుండగా, మట్టి పెళ్లలు ఒక్కసారిగా విరిగిపడ్డాయి. లోపల పని చేస్తున్న సుమారు

## రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్న
# రేవంత్ సర్కార్..



## తెలంగాణకు 'మెడికల్ టూరిజం హబ్'!

-కేంద్రం ప్రకటించిన ఐదింటిలో ఒకటి దక్కే అవకాశముందంటున్న వైద్య వర్గాలు
-ఫ్యూచర్ సిటీలో వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే సీఎం రేవంత్ నిర్ణయం



## ముగిసిన కేసీఆర్ సిట్
# విచారణ

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ ( అధికారులు ఆదివారం ఆయన నివాసంలో సుదీర్ఘంగా విచారించారు. మధ్యాహ్నం



# ముగిసిన కేసీఆర్ సిట్ విచారణ

3 గంటలకు ప్రారంభమైన ఈ ప్రక్రియ సుమారు 4 గంటల 45 నిమిషాల పాటు కొనసాగింది. ఈ విచారణలో ప్రధానంగా గతంలో పట్టుబడ్డ నిందితులు ఇచ్చిన వాంగ్మూలాలు, ట్యాపింగ్ వ్యవహారంలో ఉన్నతాధికారుల ప్రమేయం మరియు రాజకీయ ప్రయోజనాల కోసం ఈ వ్యవస్థను వాడారనే ఆరోపణలపై అధికారులు కేసీఆర్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పారదర్శకత కోసం విచారణ మొత్తాన్ని అధికారులు ఆడియో మరియు వీడియో రికార్డింగ్ చేయడం గమనార్హం.

ఈ విచారణను బీఆర్ఎస్ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారు. విచారణ జరుగుతున్న సమయంలో నందినగర్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. కేటీఆర్, హరీశ్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి ముఖ్య నేతలు కేసీఆర్ నివాసానికి చేరుకోగా, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకోవడంతో తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. "మచ్చలేని నాయకుడిపై బురద చల్లే ప్రయత్నం" అంటూ వారు నినదించారు.

విచారణ ముగిసిన వెంటనే కేసీఆర్ తన ముఖ్య అనుచరులు మరియు న్యాయ నిపుణులతో భేటీ అయ్యారు. సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలు, తదుపరి తీసుకోబోయే చర్యలపై ఆయన కేటీఆర్, హరీశ్ రావులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ విచారణ నివేదికను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించనున్నారు. రెండోసారి నోటీసులు ఇచ్చి మరీ విచారించడంతో, ఈ కేసులో తదుపరి అడుగులు ఎలా ఉండబోతున్నాయి? ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోనుంది? అనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విచారణ ఫలితాలు రాబోయే రోజుల్లో రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్న రేవంత్ సర్కార్..

ఒకప్పుడు రైతులు పంట పెట్టుబడుల కోసం అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని తీవ్రంగా నష్టపోయేవారు. వడ్డీ భారం, సరైన దిగుబడి లేకపోవడం వల్ల అనేక మంది రైతులు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు గత ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఎకరానికి ఏడాదికి రూ.10 వేల పెట్టుబడి సాయం అందించింది. దీనివల్ల రైతులకు సాగు ప్రారంభంలోనే ఆర్థిక భరోసా లభించింది. తెలంగాణలో (వ్రశ్రీఅప్తుఖు) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని కొనసాగిస్తూ, పేరు మార్చి రైతు భరోసాగా అమలు చేస్తోంది. ఎన్నికల హామీ మేరకు ఎకరానికి ఇచ్చే సాయాన్ని రూ.12 వేలుగా పెంచింది. ఇప్పటికే కొన్ని విడతల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమయ్యాయి.

శాటిలైట్ సర్వే ఒ కీలక నిర్ణయం

వేసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధుల విడుదలలో ఈసారి ఆలస్యం జరిగింది. అర్హులైన రైతులకే పెట్టుబడి సాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం శాటిలైట్ ఆధారిత సర్వేను చేపట్టింది. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా దాదాపు 10 వేల రెవెన్యూ గ్రామాల్లో సాగు భూములపై అధ్యయనం జరిగింది. మ్యాపులు, పంటల వివరాల ఆధారంగా సాగులో ఉన్న భూములను గుర్తించారు. ఈ సర్వేలో సుమారు 10 శాతం భూముల్లో పంటలు సాగు కావడం లేదని తేలింది. అందువల్ల ఈసారి ఆ భూములకు రైతు భరోసా నిధులు నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ నివేదికను ఫిబ్రవరి 6న ప్రభుత్వానికి అందించనున్నారు.

నిధుల విడుదల ఎప్పుడు?

ప్రస్తుతం పంటలు సాగు చేస్తున్న భూములకు మాత్రమే రైతు భరోసా నిధులు జమ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. శాటిలైట్ సర్వే ఆధారంగా అర్హతను నిర్ణయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. సమాచారం ప్రకారం ఫిబ్రవరి చివరి వారంలో వేసంగి రైతు భరోసా నిధులు విడుదల కానున్నాయి. వానాకాలం సీజన్‌లో సుమారు 69 లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందగా, ఈసారి ఆ సంఖ్య కొంత తగ్గే అవకాశం ఉంది. సాగు చేయని భూములకు పెట్టుబడి సాయం నిలిపివేయడం వల్ల నిజంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిర్ణయం రైతు భరోసా పథకాన్ని మరింత పారదర్శకంగా మార్చే దిశగా కీలక అడుగుగా చెప్పవచ్చు.

# ఒక్కసారిగా మైన్ కూలడంతో 200 మంది కార్మికులు మృతి

200 మంది కార్మికులు బయటకు వచ్చే అవకాశం లేక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ భారీ ప్రాణనష్టం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది.

భద్రత లేని చోట రెబల్స్ గుత్తాధిపత్యం ఈ గనులు ప్రస్తుతం ప్రభుత్వం చేతుల్లో కాకుండా స్థానిక తిరుగుబాటు దారుల (=వఎవశ్రీం) నియంత్రణలో ఉన్నాయి. దీంతో అక్కడ ఎలాంటి కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు. ఆధునిక యంత్రాలు లేకుండా, కేవలం చేతులతోనే లోతైన గోతులు తవ్వడం వల్ల గనులు అస్థిరంగా మారుతున్నాయి. లాభార్జనే ధ్యేయంగా రెబల్స్ కార్మికులను మృత్యు గొయ్యిలోకి నెడుతున్నారని మానవ హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. భద్రతా ఏర్పాట్లు శూన్యం కావడం, నిరంతర తవ్వకాల వల్ల భూమి బలహీనపడటమే ఈ భారీ విపత్తుకు ప్రధాన కారణమని తెలుస్తోంది.

ఎలక్ట్రానిక్ వస్తువుల వెనుక రక్తం కూడు ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ కోల్టన్ వంటి లోహాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. కానీ ఈ విలాసవంతమైన గాడ్జెట్ల వెనుక కాంగో వంటి దేశాల్లోని పేద కార్మికుల రక్తం ఉందనే చేదు నిజం మరోసారి ఈ ఘటనతో బయటపడింది. ఆకలి తీర్చుకోవడం కోసం ప్రాణాలకు తెగించి చీకటి గృహాల్లోకి వెళ్లే కార్మికులకు కనీసం రక్షణ కవచాలు కూడా ఉండవు. ఈ విషాదం నేపథ్యంలో అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకుని, అక్రమ మైనింగ్‌ను అరికట్టాలని మరియు కార్మికుల భద్రతను పర్యవేక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# తయారీకి ఊతం..

మరింత కలిసి రానుంది. ఇదే సమయంలో ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్‌లో స్టాక్ మార్కెట్లో చేతులు కాల్చుకుంటున్న చిన్న, రిటైల్ మదుపరులను కట్టడి చేసేందుకూ ఆర్థిక మంత్రి ప్రత్యేక చర్యలు ప్రకటించారు.

కంటైనర్ల తయారీకి రూ.10,000 కోట్లు

దేశంలో కంటైనర్ల తయారీని ప్రోత్సహించేందుకు కేంద్రం బడ్జెట్లో ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. ఇందుకోసం వచ్చే ఐదేళ్లలో రూ.10,000 కోట్లు కేటాయించనున్నట్లు సీతారామన్ వెల్లడించారు. ప్రపంచ స్థాయిలో పోటీపడగలిగే కంటైనర్ల తయారీ వ్యవస్థను దేశీయంగా అభివృద్ధి చేసేందుకు ఈ పథకం దోహదపడనుందన్నారు. పర్యావరణ హితమైన సరుకు రవాణాను ప్రోత్సహించేందుకు, కన్‌స్ట్రక్షన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్వి?పమెంట్ (సీఐఈ)ను పెంచే పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించారు. అత్యాధునిక, అత్యున్నతమైన సీఐఈని దేశీయంగా తయారు చేసేందుకు ఈ పథకం దోహదపడనుందన్నారు.

బయోఫార్మా హబ్‌గా భారత్

భారత్‌ను బయోఫార్మా తయారీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే ఐదేళ్లలో రూ.10,000 కోట్ల పెట్టుబడులను ఆర్థిక మంత్రి బడ్జెట్లో ప్రతిపాదించారు. బయోఫార్మా శక్తి కార్యక్రమం దేశంలో బయోలాజిక్స్, బయోసిమిలర్స్ ఉత్పత్తికి అవసరమైన ఆవరణ వ్యవస్థ మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడనుందని అన్నారు. అలాగే, దేశవ్యాప్తంగా 1,000 క్లినికల్ ట్రయల్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎ?సీఓ)ను బలోపేతం చేయనున్నట్లు సీతారామన్ ప్రకటించారు. బయోఫార్మాస్యూటికల్స్ లేదా బయోలాజిక్స్ క్లిష్ట ఔషధాలు. వీటిని రసాయనాలకు బదులు జీవులు, కణాలు, కణజాలల నుంచి తయారు చేస్తారు. దేశంలో మధుమేహం, క్యాన్సర్, ఆటోఇమ్యూన్ డిజార్డర్ బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో అందుబాటు ధరలో దీర్ఘాయువు, జీవ నాణ్యతను అందించడంలో బయోలాజిక్స్ కీలకమని మంత్రి పేర్కొన్నారు. బయోఫార్మా శక్తిలో భాగంగా మూడు కొత్త నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఎన్‌ఐపీఈఆర్, నైపర్)తో కూడిన బయోఫార్మా కేంద్రీకృత నెట్‌వర్క్ ఏర్పాటుతో పాటు ఇప్పటికే ఏర్పాటైన 7 నైపర్‌ను సైతం ఆధునికీకరించనున్నట్లు మంత్రి తెలిపారు.

చిప్‌ల తయారీకి బూస్ట్

సెమీ కండక్టర్ మిషన్ 2.0 ప్రకటన

ఈసీఎంఎ?సకు రూ.40,000 కోట్లు

దేశీయంగా చిప్‌ల తయారీని ప్రోత్సహించేందుకు ఈసారి బడ్జెట్లో కేంద్రం 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ ఎం) 2.0'ను ప్రకటించింది. "ఐఎ?సఎం 1.0 దేశీయ సెమీకండక్టర్ రంగ సామర్థ్యాలను విస్తరించింది. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఐఎ?సఎం 2.0ను ప్రారంభిస్తాం. దేశంలోనే చిప్‌ల తయారీకి అవసరమైన యంత్రాలు, సామాగ్రిని ఉత్పత్తి చేయడంతోపాటు ఫుల్ స్టాక్ ఇండియన్ ఐపీ డిజైనింగ్, ఈ రంగ సరఫరా వ్యవస్థను బలపరిచేందుకు కొత్త పథకం లక్ష్యమని" ఆర్థిక మంత్రి నిర్మల అన్నారు. పరిశోధనతో పాటు సాంకేతికత, నిపుణుల తయారీ కోసం శిక్షణ కేంద్రాల ఏర్పాటుపైనా దృష్టిసారించనున్నట్లు ఆమె చెప్పారు. దేశంలో ఎలక్ట్ర?ట్రానిక్స్ పరికరాల తయారీ పథకానికి (ఈసీఎంఎస్) భారీ స్పందన లభించిన నేపథ్యంలో ఈ స్కీమ్‌కు కేటాయింపులను కూడా రెట్టింపు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. "2025 ఏప్రిల్‌లో రూ.22,919 కోట్లతో ప్రారంభించిన ఈసీఎంఎస్ లక్ష్యానికి రెండింతల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ రంగంలోకి పెట్టుబడుల జోరు కొనసాగేందుకు వీలుగా ఈ పథకానికి కేటాయింపులను దాదాపు రెట్టింపు స్థాయి రూ.40,000 కోట్లకు పెంచుతున్నా"మని బడ్జెట్ ప్రసంగంలో సీతారామన్ పేర్కొన్నారు.

ఎంఎస్ఎంఈల కోసం రూ.10,000 కోట్ల ఫండ్

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల కోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈసారి బడ్జెట్లో రూ.10,000 కోట్ల ఫండ్ సహా త్రిముఖ వ్యూహాన్ని ప్రకటించారు. ఆర్థిక వృద్ధికి కీలకమైన ఎంఎ?సఎంఈలను విజేతలుగా తీర్చిదిద్దేందుకు ఈక్విటీ, ద్రవ్య, వృత్తిపరమైన మద్దతును ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఈక్విటీ మద్దతు కోసం రూ.10,000 కోట్ల ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్‌తోపాటు సూక్ష్మ పరిశ్రమల కోసం 2021లో ఏర్పాటు చేసిన సెల్ఫ్ రిలయంట్ ఫండ్‌కు మరో రూ.2,000 కోట్లు కేటాయించారు. ద్రవ్య మద్దతు కోసం టీఆర్ఈడీఎస్ (ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్)ను పూర్తి సామర్థ్యం మేరకు వినియోగించుకునేందుకు మంత్రి ప్రణాళికలు ప్రకటించారు. ఎంఎ?సఎంఈలకు వృత్తిపరంగా సాయపడేలా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కార్పొరేట్ మిత్రుల కేడర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు సీతారామన్ తెలిపారు. ఎంఎ?సఎంఈలకు నిబంధనలకు అనుగుణమైన అవసరాలను తక్కువ ధరలో అందించేందుకు ఈ కేడర్ సాయపడనుంది.



# ముగిసిన మేడారం జాతర

సైతం ఆయా పూజారులు తమ ప్రాంతాల్లోని ఆలయాలకు తీసుకెళ్లారు.

సారలమ్మను శనివారం రాత్రి సమయంలో కన్నెపల్లి, గోవిందరాజును ఏటూరునాగారం మండలం కొండాయికి ఆయా పూజారులు చేర్చారు. పగిడిద్దరాజు కూడా శనివారం రాత్రే బయలుదేరినా.. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలోని ఆలయంలోకి ఇవాళ ఉదయం ప్రవేశం చేయించారు.

## బంగారం ధర ఒక్కరోజే భారీగా పతనం, వెండి షాక్!

ఇటీవల ఆల్‌టైమ్ గరిష్ఠాలను తాకిన బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా భారీగా తగ్గాయి. హైదరాబాద్ మార్కెట్లో ఒక్కరోజులోనే 22 క్యారెట్ల బంగారం ధర రూ.8 వేలకుపైగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.9 వేలకుపైగా తగ్గింది. వెండి ధర అయితే మరింత భారీగా పడిపోయింది.

అంతర్జాతీయ మార్కెట్లో చోటుచేసుకున్న భారీ కరెక్షన్ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. స్పాట్ గోల్డ్ ధర ఒక్కరోజులోనే 350 నుంచి 400 డాలర్ల వరకు పడిపోయింది. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం, యూఎస్ డాలర్ బలపడటం ఇందుకు ప్రధాన కారణాలుగా చెబుతున్నారు.

హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారం తులం ధర రూ.1,55,100 వద్ద ఉండగా, 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,69,200గా నమోదైంది. వెండి ధర కిలోకు రూ.20 వేల మేర తగ్గి రూ.4.05 లక్షల వద్ద కొనసాగుతోంది.

బులియన్ వర్గాల సమాచారం ప్రకారం శనివారం ఉదయం 10 గంటల తర్వాత ధరల్లో మరింత తగ్గుదల కనిపించే అవకాశం ఉంది. ఇటీవల ధరలు పెరుగుదలతో కొనుగోళ్లను వాయిదా వేసుకున్న వారికి ఇది మంచి అవకాశం కావచ్చని వ్యాపారులు అంటున్నారు.

## తెలంగాణకు 'మెడికల్ టూరిజం హబ్'!

హైదరాబాద్, ఫిబ్రవరి 1 : దేశంలో ఐదు రీజినల్ మెడికల్ హబ్‌లను ఏర్పాటు చేస్తామని కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన నేపథ్యంలో.. తెలంగాణకు ఒకటి దక్కే అవకాశముందని వైద్య వర్గాలంటున్నాయి. దేశాన్ని ప్రధాన వైద్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో 5 చోట్ల మెడికల్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. ఈవన్నీ కూడా సమగ్ర ఆరోగ్య సంరక్షణ కేంద్రాలుగా సేవలందిస్తాయని.. వైద్యులు, పారామెడికల్ సిబ్బందికి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించింది. అయితే ఫ్యూచర్ సిటీలో మెడికల్ టూరిజాన్ని వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారు. అది కూడా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఆ ప్రాంతంలో మెడికల్ టూరిజం హబ్ ఏర్పాటుకు అవకాశాలున్నాయని వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. ఇక ఈసారి కేంద్ర బడ్జెట్‌లో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం), ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలకు నిధులు పెరిగాయి. ఎన్‌హెచ్‌ఎంకు ఈసారి 6.2్న నిధులు పెంచి రూ.39,390 కోట్లు కేటాయించిన నేపథ్యంలో ఆమేరకు రాష్ట్రానికి అదనంగా రూ.90 కోట్ల నుంచి 100 కోట్ల వరకు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ పథకానికి రూ.500 కోట్లు పెంచి మొత్తంగా రూ.9,500 కోట్లు కేటాయించడంతో తెలంగాణకు వచ్చే ని?ధులు కూడా పెరగనున్నాయి. ఇటు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాని (ఎన్ఏసీపీ)కి రికార్డు స్థాయిలో నిధులు పెంచారు. గతేడాది రూ.2,661 కోట్లుండగా, ఏకంగా 30.6్న పెంచి రూ.3,477 కోట్లు కేటాయించారు. దీంతో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీకి సైతం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (న్యాకో) నుంచి నిధులు పెరగనున్నాయి. ఇక సీజీహెచ్ఎస్ కింద పెన్షనర్ల వైద్యానికి కేటాయింపులు 7.5్న పెరిగి రూ.6,340 కోట్లకు చేరాయి. దీంతో పెన్షనర్లకు ఊరట లభించనుంది.

## అమెరికాకు వార్నింగ్.. ఇరాన్‌పై దాడి చేస్తే ప్రాంతీయ యుద్ధం తప్పదంటున్న ఖమేనీ..

ఇరాన్ చుట్టు పక్కల ప్రాంతాల్లో యుద్ధ నౌకలను మోహరించిన ట్రంప్ యంత్రాంగానికి ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సూటిగా హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడికి పాల్పడితే పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధం తప్పదని హెచ్చరించారు. తాము యుద్ధ ప్రేరేపకులం కాదని, అయితే తమపై ఎవరైనా దాడి చేస్తే గట్టిగా బదులిస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడి విషయంలో ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది (ఖప్పుఎవఅవఙ ఖుతీఅం ఖు).

ఆది, సోమవారాల్లో హోర్ముజ్ జలసంధిలో వ్యూహాత్మక సైనిక కసరత్తు నిర్వహిస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ కసరత్తు సమయంలో తమ యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలకు ముప్పు కలిగించేందుకు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని అమెరికా సైనిక కేంద్ర కమాండ్ హెచ్చరించింది. కాగా, ఇటీవల దేశంలో అంతర్గతంగా చెలరేగిన నిరసనలు ఓ పెద్ద కుట్ర అని ఖమేనీ వ్యాఖ్యానించారు .

యూరోపియన్ యూనియన్ దేశాలన్నింటినీ ఉగ్రవాద సంస్థలుగా పరిగణిస్తామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ ఖాలిబాఫ్ ప్రకటించారు (బీఅఒఎశ్రీవ ఙుఖర ఎశీఅఙఙ్రీఅమ్రీ). యూరోపియన్ యూనియన్, అమెరికా, ఇజ్రాయెల్ దేశాల నాయకులు అశాంతికి ఆజ్యం పోస్తున్నారని, తమ దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. అయితే తాము అమెరికాతో యుద్ధం కోరుకోవడం లేదని స్పష్టం చేశారు.



# నాయకులు కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలి..

# దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ







## వైరా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి ..
## అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి..
## అధిష్టానానికి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1 /వైరా
(అక్షరం న్యూస్)

వైరా నియోజకవర్గ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ వి ఎస్ గార్డెన్ నందు జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వైరా మున్సిపాలిటీ ఇంచార్జి రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్య నారాయణ వైరా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా సమావేశానికి హాజరైన మంత్రి కొండా సురేఖకు జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయ. వైరా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...వైరా మున్సిపాలిటీ లో ఉన్న 20 వార్డులలో 190 నామినేషన్లు దాఖలు అయితే అందులో 92 నామినేషన్లు కాంగ్రెస్ పార్టీ నుండే పడటం విశేషం అని ఇక్కడ పార్టీ చాలా బలంగా ఉందని అని ఆమె అన్నారు.

అలాగే పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు కార్యకర్తలకుతగిన గుర్తింపు ఎప్పుడు ఉంటుంది సీటు రాలేదని ఆవేదన ఆందోళన అవసరం లేదు వారిని వారి సేవలు పార్టీ ఎల్లవేళలా ఉపయోగించుకుంటుంది అని ఆమె అన్నారు.
వైరా మున్సిపాలిటీలో 20 వార్డులలో 20 వార్డులు గెలిచి తీరాలని గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు తిరిగి పునరావృతం కావద్దని ఆమె హెచ్చరించారు.

నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయ లోపం పనికిరాదు అని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పనిచేస్తే విజయం తథ్యం అని అని ఆమె అన్నారు అధిష్టానం ఆదేశించిన అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిందే నని అధిష్టానం ఆదేశాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయి అని ఆమె అన్నారు.

సీటు రాలేదని మనలో మనమే కొట్లాడితే నష్టపోయేది మనమే నని అలాంటి అవకాశం మరొకరికి ఇవ్వొద్దని ఆమె కోరారు. అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి ఈ ఎన్నికలలో కూడా మన పార్టీ అభ్యర్థులు గెలిస్తే మనకు మేలు జరుగుతుందని ఆమె అన్నారు పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులు చేయాలని ప్రతి ఒక్క ఓటరును కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈనెల 11వ తేదీన జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా అందరూ కష్టపడి పని చేసి చైర్మన్ స్థానాన్ని హస్తగతం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో
వైరా మున్సిపాలిటీ ఇంచార్జ్ రాష్ట్ర హస్తకళ సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ రాష్ట్ర మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు. వైరా మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు. మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతో కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపిన రేవంత్ రెడ్డి ..







## వైరాలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ ..
## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1/వైరా
(అక్షరం న్యూస్)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రజల గుండెల్లో నిలిచిన బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన వైరాలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

వైరా మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయ సమీప వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి ,మంజుల మదన్ లాల్ ,లకావత్ గిరిబాబు పాల్గొన్నారు శాంతినగర్ నుండి ర్యాలీ వైరాలోని తల్లాడ రోడ్ మధిర రోడ్లో వరకు కొనసాగింది , ఈ ర్యాలీ లో
జై తెలంగాణ జై కెసిఆర్ నినాదాలతో మారుమోగింది. అనంతరం తిరిగి
వైరా రింగ్ రోడ్డు వద్దకు ర్యాలీ చేరుకుంది.

ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ...
తెలంగాణ రాష్ట్ర ఇచ్చిసాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కేసీఆర్‌కు సిట్ నోటీసులు పంపడం హేయమైన చేరియా, రాజకీయ కక్షతో చేసిన చర్యగా తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌పై ఎలాంటి అక్రమాలు లేవని, ప్రజలే ఆయనకు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. వయసు మీద పడిన వారిని విచారించే విధంగా నిబంధనలు ఉంటాయని సిట్ అధికారులు అలాంటి నిబంధనలను అతిక్రమించింది అన్నారు. విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు ఎన్ని కుట్రలో పందిన కేసీఆర్ను ఏమీ చేయలేరని ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు ,మద్దెల రవి ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు వ,నమా విశ్వేశ్వరరావు, దోంతేబోయిన వెంకటేశ్వర్లు ,కొత్త వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు ,మాదినేని దుర్గాప్రసాద్, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నూకల వాసు, మాదినేని సునీత ,మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి,మేదరమెట్ల రాము, మిట్టపల్లి కిరణ్,అయినాల కనకరత్నం, బత్తుల లింగారావు, విలాస్ సాగరం నరేష్, మడిపల్లి కృష్ణ,తిరుపతి శ్రీను, ఆధూరి ప్రేమ్ కుమార్, వేల్పుల రవి,కారుకొండ బోస్. నూకల ప్రసాద్ ,గుజ్జర్లపూడి దేవరాజు, దొంత బోయిన వెంకటనారాయణ ,వల్లేపూ రాము ,రంగా సత్యనారాయణ ,మాదినేని లక్ష్మణ్ ,నల్లమోతు లక్ష్మీనారాయణ ,మాదినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరికి ప్రయత్నం

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్::
రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వచర్ల గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నం చేశారు. గ్రామానికి చెందిన కంజర్ల సాగరాచార్యులు జనవరి 28న ఆరోగ్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ఆసుపత్రికి వెళ్ళాడు. ఫిబ్రవరి 01 న వేకువజామున 02 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి తాళం పగలగొట్టారని ఫోన్ ద్వారా వారి అత్తమ్మ సౌమిత్రి లావణ్య కు తెలుపగా వెళ్ళి చూసింది. ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండటంతో చూసి సాగర్ కు వాట్సాప్ ద్వారా ఫోటోలు పంపగా ఎలాంటి వస్తువులు చోరికి గురి కాలేదని తెలిపారు. ఇంట్లోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సౌమిత్రి లావణ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తాడవేని శ్రీనివాస్ తెలిపారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

–చొప్పదండి ఎస్సై ఎన్.నరేష్ రెడ్డి



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 01
(అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ ప్రజలు మునిసిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికలకు సంబంధించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంది కావునా పౌరులు అందరూ ఎన్నికల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని చొప్పదండి ఎస్సై ఎన్.నరేష్ రెడ్డి సూచించారు.డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం లేదా స్వీకరించడం లేదా ఓటర్లను ప్రభావితం చేయడానికి ఏవైనా ప్రేరేపణలు చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం,వాటికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నమైన చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించబడునని,
ఎవరైనా బెల్టుషాపులు నడిపిన, మాదక ద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అభ్యర్థులు గాని, వారి అనుచరులు ఎవరైనా సోషల్ మీడియాలో లేదా వాట్సాప్ వంటి మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు చేసిన లేదా ప్రజా శాంతికి భంగం కలింగించేలా పోస్ట్ లు చేసిన అతనితో పాటు గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోబడునన్నారు.అభ్యర్థులు ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు తీయటం మరియు ప్రచార వాహనాలు, స్పీకర్లు వినియోగించటం ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకి వస్తుంది –ావునా ముందస్తు అనుమతి తప్పనిసరి అని ఎస్సై హెచ్చరించారు.

## ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం / ఫిబ్రవరి 1 / అక్షరం న్యూస్ – :
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడాన్ని వ్యతిరేకిస్తూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కొత్తగూడెంలో లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుండి విద్యానగర్ బైపాస్ రోడ్డు వరకు సుమారు 1500 మంది బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, వనమా రాఘవేంద్రరావు, నాయకులు శాంతి నాయక్, గులాబీ కార్యకర్తలు, నల్ల కండువాలు ధరించి రేవంత్ రెడ్డి సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినాదాలిచ్చారు.

## బడ్జెట్ లో విద్యా, వైద్య రంగాలకు కేటాయింపులు ఏవి??

జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 1 / అక్షర న్యూస్ – ::
కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ 53,47,315 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగానికి 10 శాతం నిధులు అనగా సుమారు 5,34,000 కోట్లను కేటాయించాల్సి ఉండగా కేవలం 1,39,289 కోట్లు అనగా కేవలం 2.53 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారని, వైద్య రంగానికి కేవలం 2.1శాతం నిధులను మాత్రమే కేటాయించిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బీజేపి అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని ఎక్కడా ప్రస్తావించలేదని రాష్ట్రంలో బీజేపీ కి 8 మంది ఎంపీలు ఉన్నా నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీల ప్రస్తావన లేదు అని తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బడ్జెట్ అని ఆరోపించారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఫిబ్రవరి 1 /అక్షరం న్యూస్-
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026ను దృష్టిలో ఉంచుకుని ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో ఉన్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.
ప్రస్తుతం అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి నిర్వహించే తేదీల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని తెలిపారు.ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.


# కన్నుల పండువగా శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి కళ్యాణం





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -31(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామం లో శ్రీ రుక్మిణి వేణుగోపాల స్వామి వార్షికోత్సవం భక్తి శ్రద్ధలతో కొనసాగాయివార్షికోత్సవములోభాగంగా ఆదివారం దేవాలయ ఆవరణలోని కళ్యాణ మండపంపై వేణుగోపాల స్వామి రుక్మిణి, కళ్యాణం కనుల పండువగా జరిగిందిఈ కళ్యాణం సందర్భంగా కళ్యాణ మండపంతోపాటు ఆలయాన్ని కొబ్బరి, మామిడి తోరణాలతోపాటు వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. ముందుగా



దేవతామూర్తులను శుద్ధ జలం, పంచామృతంతో అభిషేకం చేశారు.. ప్రత్యేక వేదిక పై వేద మంత్రాలు, గణపతి పూజ, స్వస్తి, పుణ్యహ్వా వచనము, యజ్ఞోపవీత ధారణ రక్షాబంధనం జిలకర్ర బెల్లం మాంగల్య ధారణ తదితర క్రతువులను. ఆలయ ధర్మ కర్త రేపాక రామశర్మ దేవాలయ పురోహితులు రేపాక రాజేంద్ర శర్మ పంతులు ఆధ్వర్యంలో కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేణుగోపాలస్వామి రుక్మిణి కళ్యాణం తిలకించేందుకు పెద్ద ఎత్తున వివిధ గ్రామల ప్రజలు తరలి వచ్చారు. కళ్యాణ అనంతరం దేవాలయ ఆవరణలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో మున్నురు కాపు పటేల్ సంఘం నూతన కమిటిని సంఘ సభ్యులు ఆదివారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా అనంతుల రాజేశ్వర్ ఉపాధ్యక్షులు గా ఆది లక్ష్మణ్ కార్యదర్శి గా ముచ్చర్ల ( చెక్కపెల్లి )లక్ష్మణ్కోశాధికారి గా జిల్లెల్ల బిక్షపతి కార్యవర్గ సభ్యులు గా

ముచ్చర్ల నరేష్ జిల్లెల్ల -మల్లేశ్ జిల్లెల్ల ముత్యం

తోట సురేందర్ ఆది -రమేశ్ గౌరవ సలహాదారు గా వరి లక్ష్మణ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా అధ్యక్షులుమాట్లాడుతూ.. మున్నూరు కాపుల సమస్యలపై పోరాడుతామని సంఘం అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో తోట ధర్మేందర్, జిల్లెల్ల రాజు, ఆది శేకర్, వరి రాజు, మరియు కుల సభ్యులు పాల్గొన్నారు

## 12న జరిగే కార్మిక దేశవ్యాప్త సమ్మెలో మిషన్ భగీరథ కార్మికుల పాల్గొనాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

, మిషన్ భగీరథ కార్మికులు దేశవ్యాప్త సమ్మె లో పాల్గొనాలి. సమ్మె నోటీస్, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నియసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు అఖిలభారత కార్మిక సంఘాలు ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి సమ్మెలో మిషన్ భగీరథ కార్మికులు పాల్గొనాలని మురుమూర్ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అధికారులకు సమ్మె నోట్స్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి మాట్లాడుతూ కార్మికులను కట్టు బాలసులకు మార్చే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, శ్రమ శక్తి నీతి 2025, ఎలక్ట్రిసిటీ బిల్ 2025 రద్దు చేయాలని, ప్రభుత్వ సంస్థల ప్రవేటి కరణ నిలిపివేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్లతో 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో మిషన్ భగీరథ కార్మికులు పాల్గొని కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి, జంపాల సాగర్, పెసరి నగేష్, పెసరి మల్లేష్, జగదీష్, సిరవేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కార్మికులు ప్రతి ఒక్కరు లేబర్ కార్డు దరఖాస్తు చేసుకోవాలి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)

కార్మికులు ప్రతి ఒక్కరు లేబర్ కార్డు దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ నాయకులు బాధ నరేష్ తెలిపారుముస్తాబాద్ మండలం చీకొడు గ్రామం లో ఐదవ వార్డ్ సభ్యుడు ఐనా బాధ నరేష్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు నమోదు కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా బాధ నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లేబర్ కార్డు కలిగి ఉండాలని వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలు ప్రతి ఒక్కరికి అందాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ వివరిస్తూ ప్రజలకు అదే విధంగా పని చేయడమే తన వంతుని ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఛీ కోడు గ్రామ ఐదవ వార్డ్ సభ్యులు బాధ నరేష్ చీకో డు గ్రామ రెండవ వార్డ్ సభ్యులు కరెడ్ల సునంద మల్లారెడ్డి బుస వర్షిణి ఎల్లవ్వ నర్సయ్య కనకరాజు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-31(అక్షరం న్యూస్)

ఫోన్ అక్రమ ట్యాంపింగ్ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నల్ల బ్యాడ్జి లు జెండాలు, కండ్ల కు గంతలు కట్టుకొని రోడ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు సిట్ నోటీసులు వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని పాల్పడుతుందని వారు మండిపడ్డారుప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులకు పాల్పడుతోందని అందులో భాగంగానే హరీష్ రావు, కేటీఆర్కు, కేసీఆర్కు ఫోన్ టాపింగ్ కేసులో సీట్ నోటీసులు పంపిస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ప్రజలను దృష్టి మళ్లించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని మండిపడ్డారు.సింగరేణిలో జరుగుతున్న వందల కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణం వెలుగులోకి రాగానే.. ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందని ఆరోపించారు.. ఈ కార్యక్రమలలో ఆయా గ్రామాల బీ ఆర్ ఎస్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు

## జె ఎస్ ఓ గా ఎంపికైన ఈశ్వర్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్:

ఆదివారం కొత్తగూడెం లో జరిగిన సింగరేణి ఇంటర్నల్ జూనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచి పోస్టుకు ఎంపికైన రత్నాపూర్ గ్రామానికి చెందిన ఈశ్వరచంద్ర సాయి, ప్రస్తుతం మందమర్రి రీజినల్ కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్ లో అసిస్టెంట్ కెమిస్ట్ గా పని చేస్తున్నారు. ఈయన ఎంపిక పట్ల స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, మిత్రులు భోగి సతీష్, బొంగరాల రవి హర్షం వెలిబుచ్చారు.

## రైతులు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ముందుగా యూరియా బుకింగ్ చేసుకోవాలి

- **మండల వ్యవసాయ అధికారి అనూష**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ ఫిబ్రవరి-01(అక్షరం న్యూస్)

రైతులు ఎరువుల కోసం పడే ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ లో ముందుగా యూరియా బుకింగ్ చేసుకోవాలని ముస్తాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సేవలు నేటి నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ రైతులు డౌన్ లోడ్ చేసుకోవాలని, దాని ద్వారానే ఎరువులు బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద వద్ద రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. మండలంలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

- **కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి /(అక్షరం న్యూస్) ఫిబ్రవరి 01:

కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో.... ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాలి

- **టిపిసిసి మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ జమాల్ షరీఫ్**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి /(అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 01:

హుజురాబాద్ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీధి రౌడీ గా మాట్లాడడం సిగ్గుచేటుఅని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ మహమ్మద్ జమాల్ షరీఫ్. (న్యాయవాది) అన్నారు ఆదివారంజనగామ గిర్నిగడ్డలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ గౌస్ ఆలం మీద చేసిన దుర్భాగ భాషలు చేస్తూ ముస్లిం సమాజానికి కించపరిచినాడని అన్నారు, ఎమ్మెల్యే ఉండి తెలంగాణలో ఉన్న ముస్లిం సమాజానికి కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చట్టరీత్య చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు కార్యక్రమంలో

ఎండి బాబా, మోయిన్, అన్సార్, అబ్దుల్ మన్నాన్, టిప్పు , గౌస్, మియా, తదితరులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులు కక్షసాధింపే

- బొగ్గుకుంభకోణం, జలదోపిడీపై బీఆర్ఎస్ పోరాటాన్ని తట్టుకోలేకే కుట్ర
- తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పై రేవంత్ సర్కార్ తీరు దుర్మార్గం
- కాంగ్రెస్ నాయకులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయం
- మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే

**కోరుకంటి చందర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్





బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్ట డంతో పాటు జలదోపిడీ పై బీఆర్ఎస్ పోరాటం చేస్తున్న నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ గారిపై రాష్ట్ర సర్కార్ కక్షసాధింపు చర్యలకు దిగిందని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్ర తోలి సిఎం కేసీఆర్ కి సీట్ నోటీసులు నేపథ్యంలో లో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు నల్లబడ్జీలు ధరించి నిరసన చేపట్టి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రాన్నిపదేండ్ల పాటు అద్భుతంగా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు. యావత్ తెలంగాణ సమాజానికి మార్గదర్శకుడిగా కేసీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెసు ఓటమి భయం పట్టుకున్న దని, ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మ స్థైర్యం దెబ్బతీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సీట్లో ఉన్నది పోలీసులా? లేక, సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యమా? అన్న అనుమా నాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. రేవంత్రెడ్డి చేసిన చిల్లరమల్లర ప్రయత్నమే ఈ సిట్ నోటీసులు అని దుయ్య బట్టారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేసీఆర్ తో పోటీ పడాలి కానీ, ఈ విధంగా విధ్వంసం చేయడమేంటని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవెల్లిలోని నివాసంలో ఉంటే, నందినగర్లో నోటీసులు ఇవ్వడం ఏంటని నిలదీశారు. కేసీఆర్ కు సిట్ నోటీసు లపై మేధావులు, కళాకారులు తీవ్రంగా పరిగ ణించాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులపై అక్రమ ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సాకుగా చేసుకుని కేసీఆర్ ప్రతిష్టను దెబ్బ తీయాలనే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి స్టంట్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రతిపక్షంపై దాడులు చేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ కక్షపూరిత పాలన సాగుతోందని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్న ప్రజలు ఈ పరిణామాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్పార్టీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, పర్లపల్లి రవి, మురళీధర్ రావు, గుంపుల లక్ష్మి,జక్కుల తిరుపతి జడ్సన్ సట్టు శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ కోడి రామకృష్ణ గుర్రం పద్మ రమ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు,



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు





- **గోదావరిఖనిలో ఆత్మీయ సమ్మేళనం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చోటు చేసుకున్నాయి. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ డివిజన్లకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా 60వ డివిజన్‌కు చెందిన మోతుపాటి స్వప్న ఆనంద్, 17వ డివిజన్‌కు చెందిన పొలవేణి రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతనంగా చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి బాలా అంకుశ జి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీజన్--4 ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం

జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 1 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి ఆర్జీ--వన్ ఏరియాలోని జిడికె--వన్ ఇంక్లైన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన సీజన్--4 ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో రిలే 'ఏ' జట్టు విజేతగా నిలిచింది. పది జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఇరవై లీగ్ మ్యాచ్‌లు నిర్వహించారు. ఆదివారం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా, జిడికె--వన్ ఇంక్లైన్‌కు చెందిన రిలే 'ఏ' మరియు రిలే 'సి' జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో రిలే 'ఏ' జట్టు ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించి విజయం సాధించింది. విజేతగా నిలిచిన రిలే 'ఏ' జట్టుకు మొదటి బహుమతిగా రూ. 15,500 నగదు మరియు ట్రోఫీని అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన రిలే 'సి' జట్టుకు రూ. 10,000 నగదు మరియు ట్రోఫీని ప్రదానం చేశారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న జట్లకు ఆర్జీ--వన్ ఏరియా ప్రధాన నిర్వాహకుడు లలిత్ కుమార్, జిడికె ఇంక్లైన్ మేనేజర్ సుధీర్ జక్కులవార్, జిడికె--11 ఏజెంట్ సీహెచ్ శ్రీనివాస్ ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా గుర్తింపు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. విజేత జట్టుకు మొదటి బహుమతిని మేకల నాంపల్లి, రెండో బహుమతిని కే. రమేశ్ అందజేశారు.







## ప్రజావాణి కార్యక్రమం రద్దు

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్;



కలెక్టరేట్లో సోమవారం నాడు (02.02.2026) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు, పురపాలక ఎన్నికల అనంతరం ప్రజావాణి నిర్వహణపై మరోసారి పత్రిక ప్రకటన విడుదల చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ముగింపు




పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 1 అక్షరం న్యూస్;

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో రెనాల్ట్--నిస్సాన్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ విజయవంతంగా ముగిసింది. ఈ డ్రైవ్‌లో భాగంగా ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థులు సుమారు 50 మంది హాజరయ్యారు. రాత పరీక్ష, ఫిజికల్ ఎగ్జామినేషన్, గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూ వంటి పలు దశల ఎంపిక ప్రక్రియల అనంతరం 28 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు రెనాల్ట్--నిస్సాన్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఏడవల్లి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ, తమ కళాశాలలో వంద శాతం ప్లేస్మెంట్ లక్ష్యంగా పని చేస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు మాట్లాడుతూ, విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకొని ఉద్యోగ సాధనలో ముందువరుసలో నిలవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, తమ కళాశాలలో మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులకు ఉద్యోగ సాధనకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని, దీనివల్ల చివరి సంవత్సరానికి వచ్చేసరికి ఉద్యోగం సాధించడం ఎంతో సులభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, ఆర్షియ, రమ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు సిట్ నోటీసులు అక్రమం

- **మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**
- **గోదావరిఖనిలో బీఆర్ఎస్ ఆందోళన**



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 1 అక్షరం న్యూస్;

అక్రమ కేసులో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) గారికి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పూర్తిగా అబద్ధమని స్పష్టం చేశారు. దీనిని ఒక సాకుగా చూపుతూ ముందుగా కేటీఆర్, హరీష్ రావు, సంతోష్‌లకు, ఇప్పుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దురుద్దేశాన్ని వెల్లడిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ గారు ఎక్కడ ఉంటారో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి తెలుసని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగల మాదిరిగా వెళ్లి గోడకు నోటీసులు అంటించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ఉన్న అక్కసుతోనే ఈ నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని, ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడ ప్రజా వ్యతిరేకత తప్పక ఉద్భవిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌశిక హరి గారు, టీబీజీకేఎస్ నాయకులు రాజిరెడ్డి గారు పాల్గొనగా, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## మంచరామి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహణ



సుల్తానాబాద్ (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 1, అక్షరం న్యూస్.

మంచరామి గ్రామంలో ఆదివారం రోజు పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా సుల్తానాబాద్ మండల పశు వైద్యాధికారులు, హైదరాబాద్ నుంచి శిక్షణ పొందుతున్న పశువైద్య అధికారులు పాల్గొని సేవలందించారు.శిబిరంలో పశువులకు అవసరమైన టీకాలు వేయడంతో పాటు, గ్రామాలలో వైరస్ సోకిన కుక్కలకు మందులు వేసి చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి ఉప్పు లక్ష్మీ తిరుపతి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది

- **బీజేపీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి.**



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్.

తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నారాయణరావు పల్లి గ్రామ శివాజీ సేన యూత్ క్లబ్ సభ్యులు 70 మంది బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు.వీరందరికి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువకులు బి.జె.పి పార్టీ లోకి చేరుతున్నారని తెలిపారు. తాళ్ల నగేష్, పురాణం వినోద్, తూరపాటి అంజి, కోళ్ల తిరుపతి, పోతుగంటి నారాయణ, కళ్లెం రాజు, గంధం కుమార్, గంధం జగన్ లతో పాటు 70 మంది బి.జె.పి. చేరగా ఉప సర్పంచ్ ,బీజేవైఎం జిల్లా నాయకులు పొన్నం మణికాంత్,వార్డు సభ్యులు గుర్రం రమేష్, గుర్రం ప్రభాకర్, చెల్కలా శ్రీనివాస్ రెడ్డి,కొమ్ము శ్రీనివాస్, సురేందర్, శివ సాయి, సందీప్ తధి తరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలును సన్మానించిన సర్పంచ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కొండు ప్రశాంతరాణి ఉపాధ్యాయురాలు గా పదవి విరమణ పొందగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. ఇటీవల జీవశాస్త్రము స్కూల్ అసిస్టెంట్ గా చందనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఓఏ కొండు రవీందర్ రావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కొప్పుల అనిత-రవీందర్ రావు, ఉపాధి ఏపీవో పల్లె మంజుల-తిరుమలరావు, పల్లె అమర, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నివాళులు అర్పించిన మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగురి రమేష్ తండ్రి, క్రీ శే అంగురి భూమయ్య దశదినకర్మ ఆదివారం నిర్వహించగా కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు రోడ్డ బాపన్న పన్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిందం మహేష్ అంగురి భూమయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం అంగురి రమేష్ తో పాటు కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకుడు ఉయ్యాల కుమార్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, పన్నూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఏరావేనా అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ నిరసన



జనగామజిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)ఫిబ్రవరి 01:మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్

విచారణకు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ అధిష్టానం పిలుపుమేరకు రఘునాథపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిరసనలు, ధర్నాలు జరిగాయి. బిఆర్ఎస్,నాయకులు, కార్యకర్తలు రోడ్లపై చేరి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుంది అంటూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు ఇస్తూ రాజకీయంగా ఎదుర్కోలేక కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కతోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పై మండిపడ్డారు. రోడ్లపై బయటయించి నిరసనకు దిగారు. కార్యక్రమంలో ఈ వై,కుమార్ గౌడ్,బొల్లం అజయ్,ముసిపట్ల విజయ్, గూడ కిరణ్,దావరీ యాకయ్య,బొంగు ఐలయ్య,బాల బోయిన శ్రీనివాస్,కడారి సురేష్,మినుముల శ్రీనివాస్ రెడ్డి, కొర్ర రాజేందర్, పరుశరాములు, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా 'కళ్యాణ' మహోత్సవం...

- **స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి...**
- **కూసుమంచిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1 ( అక్షరం న్యూస్)

కూసుమంచి : మండల కేంద్రంలో ఆధ్యాత్మిక పరవశం వెల్లివిరిసింది. శ్రీ స్వామివార్ల తిరుకళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

### పట్టువస్త్రాల సమర్పణ..

ఈ వేడుకకు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు, గ్రామ పెద్దలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామివార్ల కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆయన పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

### లోక కళ్యాణమే లక్ష్యం..

పూజల అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "స్వామివారి కృపతో కూసుమంచి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని" ఆకాంక్షించారు. శాంతి, సమృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే

- **మున్సిపల్ నిరంతర అభివృద్ధి మా లక్ష్యం.**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.**



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 1, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 14 మంధి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రకటించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈర్ల స్వరూప, రెండవ వార్డు గాజుల రాజమల్లు మూడవ వార్డు మహమ్మద్ నిషాద్ నాలుగవ వార్డు బిరుదు రాధాకృష్ణ ఐదవ వార్డు గ రిగే శోభారాణి ఆరవ వార్డు బాకం సాయికిరణ్ ఏడవ వార్డు వరప్రదీప్ 9వ వార్డు తోర్రికొండ ప్రభాకర్ పదవ వార్డు అంతటి పుష్పలత 11వ వార్డు కల్వల అంజలి 12వ వార్డు దున్నపోతుల లలిత 13వ వార్డు సిద్ధ తిరుపతి 14 వ వార్డు వేగోళం పద్మ 15వ వార్డు గాదాసు మంజులను ప్రకటించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని . పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని 15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని, తెలిపారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్, ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు కృష్ణ, అంతటి పుష్పలత, దుగ్యాల సంతోష్ రావు, పెగడ పరుష రాములు,, వేగోళం అబ్బయ్య గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 31 33 వ డివిజన్ల నుంచి పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి నుంచి పలువురు రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లిఎన్టీపీసీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలోలి 31, 33వ డివిజన్లకు చెందిన సుమారు 30 మందికి పైగా ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా లిరామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ పాలన, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలపై తీసుకుంటున్న నిర్ణయాలే పార్టీ బలోపేతానికి కారణమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని, ప్రతి కార్యకర్త ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై పూర్తి నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మంత్రి కొండా సురేఖని సన్మానించిన.. మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దంపతులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగే ఎలక్షన్ సన్నాక సమావేశానికి విచ్చేసి న ఖమ్మం జిల్లా మున్సిపాలిటీ ఎలక్షన్ ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ని గజమాల తో శాలువా తో సన్మానించిన వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు విజయలక్ష్మి దంపతులు

## దేశాయిపేటలో వైద్య శిబిరం



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 01( అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ బీజేపీ నాయకులు గుంట రవి ఆధ్వర్యంలో వజ్ర హాస్పిటల్ వారు వైద్య శిబిరం నిర్వహించారు.200 మంది ప్రజలు వైద్య శిబిరములో పాల్గొన్నారని గుంట రవి తెలియజేశారు. ప్రముఖ ఛాతి వ్యాధి నిపుణులు సుమన్ కుమార్, డాక్టర్ నల్ల దిలీప్ లు గ్రామస్తులకు వివిధ పరీక్షల నిర్వహించిన మందులు అందజేశారు. ఛాతి సమస్యలతో పాటుజ్వరము, కీళ్ల నొప్పులు, రక్తపోటు ,మధుమేహం తదితర రుగ్మతలు ఉన్న వారిని పరీక్షించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ గుంట రవి మాట్లాడుతూ చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి జనరిక్ మెడికల్ షాప్ ని వినియోగించుకొనవలసిందిగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం మందుల ధరలలో పది నుంచి 25% ధరలకు అందిస్తున్న మందులను చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం లాబాపేక్ష లేకుండా మందులు అందిస్తున్నారని వీటిని వినియోగించుకొని జనరిక్ షాపును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ వడ్లకొండ తిరుమల-కొమురయ్య, సింగిరెడ్డి అశోక్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, కొలిపాక మల్లేశం, వెల్మ హన్మంతరెడ్డి, చంటి బాబు, గంగస్వామి, వెల్మ లత, సుద్దాల రేణుక తదితరులు హాజరయ్యారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ను చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు...

- కాంగ్రెస్ సర్కార్‌ను ప్రజలు తిరస్కరించారని పోలీసులకు ముందే తెలిసింది
- ఎన్నికలు ఎప్పుడొస్తాయని యావత్ తెలంగాణ ప్రజలు రోజులు లెక్కపెడ్తారు
- నిరసన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్ :

తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ సీఎం కేసీఆర్‌ను ఈ సమాజం, ప్రజల ముందు చులకనగా చూపించేందుకు రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాజకీయ కక్ష సాధింపు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు అక్రమంగా సిట్ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలో బాగంగా రామగిరి మండలం నాగేపల్లి ఎక్స్ రోడ్ నుండి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం తెలంగాణ చౌరస్తా లో ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆనాడు సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపిన గొప్పనాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఆంధ్రావాళ్లకు తొత్తుగా మారి సంచులు మోసే రేవంత్‌రెడ్డి తెలంగాణ పోరాట పటిమ, ఉద్యమం గురించి తెలియని మూర్ఖుడు అని అన్నారు. ఓటుకు నోటు కేసులో రెడ్‌హ్యాండెడ్‌గా రేవంత్‌రెడ్డి దొరికిన విషయాన్ని యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. కుట్రలు కుతంత్రాలతో కేసీఆర్‌ను సమాజం ముందు చిన్నగా చూపించాలనే ప్రయత్నాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఏదో ఒక నింద మోపి దాని మీద బతుకాలనే నీచ ఆలోచనకు యావత్ తెలంగాణ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని అర్థం చేసుకుంటున్నారని, నేటి యువ ఓటర్లకు కాంగ్రెస్ నీతిని రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని పార్టీ ఆదేశిస్తే రామగిరిలో ముందుగానే గమనించి ఈ ప్రభుత్వం అనాథగా మారిందని, ప్రజల నుంచి తిరస్కరించబడిందని ముందే వాళ్లు దహనం చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ పాలనపై విసుగు చెందిన యావత్ తెలంగాణ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని రోజులు లెక్కపెడుతున్నారని, అవకాశం వస్తే రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వాన్ని సముద్రంలో కలుపాలని, కృష్ణాగోదావరిలో సాగనంపాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండే వంద మంది నాయకుల్లో పది మంది తొత్తులు తప్ప మిగితా 90మంది ఈ ప్రభుత్వాన్ని చీడనాడుతాండ్లని ఆయన గుర్తు చేశారు. పదేళ్లలో ఈ రాష్ట్రాన్ని సమాజాన్ని అగ్రస్థానంలో నిలిపిన కేసీఆర్‌ను చిల్లర నోటీసులు ఇచ్చి ఫోన్ ట్యాంపింగ్ పేరుతో బదనాం చేస్తున్నారని, ఫోన్ ట్యాంపింగ్ ఎవరు చేస్తారో దానికి సంబంధించిన విధివిధానాలు రాజ్యాంగంలో రాసి ఉన్నా కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వనీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై నిరసన తెలుపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కు అని, ఈ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపించవద్దని ఆయన హితవు పలికారు.

# మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి ...

- మంత్రి కొండా సురేఖ
- ప్రభుత్వ పథకాలే అస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్లండి..
- ఐక్యతతోనే విజయం సాధ్యం.. ఏదులాపురం సన్నాహక సభలో పిలుపు...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల సమరంలో కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా కదలాలని, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ



పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మున్సిపల్ ఎన్నికల క్షేత్రంలో పార్టీ జెండా రెపరెపలాడడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

### ఐక్యమత్యమే మహాబలం

అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండటం సహజమని, అయితే పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఐక్యంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలో నిలవడంపై ఆమె స్పందిస్తూ, మనలో మనమే కొట్లాడుకుంటే మూడో వ్యక్తి గెలిచే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. నేతలు చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ ఏకతాటిపైకి తేవడం



అభినందనీయమని పేర్కొన్న మంత్రి, వార్డుకు ఒక్కరే అభ్యర్థి ఉండేలా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

### ప్రజాక్షేత్రంలో సంక్షేమ విజయాలు..

మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులతో రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పెంపు వంటి పథకాలు ప్రతి కుటుంబానికి కొండంత భరోసా ఇచ్చాయని ఆమె గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సారథ్యంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇదే ఊపుతో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని ఆయనకు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### ప్రచార హోరుకు సర్వం సిద్ధం

సోమవారం ఉదయం నాటికి అభ్యర్థులందరికీ బి-ఫామ్‌లు అందజేస్తామని, అప్పటి నుంచే ముమ్మర ప్రచారం మొదలుపెట్టాలని మంత్రి సూచించారు. వార్డుల్లో ఘన విజయం సాధిస్తేనే మున్సిపల్ ఛైర్మన్ పీఠం దక్కుతుందని, ఐక్యతతోనే అది సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు వెలుగు మహానంది జాతీయ

# పురస్కారం అందుకున్న దబ్బెట రవీందర్, కాసుల కిరణ్ కుమార్



కరీంనగర్/ జమ్మికుంట /ఫిబ్రవరి 01/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్ కు తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ కాళోజి తెలుగు బుక్ ఆప్ రికార్డ్స్ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద , నేతాజీసుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు జాతీయ పురస్కార సన్మాన పత్రం తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం వారు దబ్బెట రవీందర్ కిరణ్ కుమార్ ముదురకోలరాజు , కురిమిండ్లఅశోక్ ధర్ముల శంకర్ ఆకారపు రమేష్ చేస్తున్న సామాజిక సేవా , ప్రజాసేవ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి వీరికి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారాన్ని మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు బస్వ రాజు సారయ్య వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాస్యనటులు ఆర్ఎస్ నంద చేతుల మీద పురస్కారంఅందుకున్నారు తెలుగు వెలుగు నిర్వాహకులు పోలోజు రాజ్ కుమార్ ఆచార్య , డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కారం రావడం పట్ల పలు బీసీ సంఘాలు విశ్వకర్మ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



# రామన్నపల్లి గ్రామంలో ఉన్న సర్వే నెబర్ 246 భూమికి మేమే వారసులం

- అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి..



కరీంనగర్/జమ్మికుంట/ ఫిబ్రవరి 01/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెం.246 భూమికి సంబంధించిన నిజమైన పట్టాదారులు మేమే అని పందిళ్ళ శంకర్, పందిళ్ళ మురళి, పందిళ్ళ రామా దేవి అని స్పష్టంగా తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాట చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూమేము ఎవరి మీదైనా బురద చల్లే ఉద్దేశంతో మాట్లాడటం లేదు. కానీ మాజీ ఎంపీటీసీ, మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ మా భూమిపై అక్రమంగా హక్కు చెలాయించే ప్రయత్నం చేస్తూ, మా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.ఆయన నుంచి మాకు ప్రాణహాని ముప్పు ఉంది. వెంటనే మాకు పోలీస్ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.పూర్తి ఆధారాలు మా వద్ద ఉన్నాయి,మా భూమికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన పత్రాలు మా వద్ద ఉన్నాయి. నిన్న ఆయన చూపించిన ఆధారాలు పూర్తిగా తప్పుడు, నకిలీ ఆధారాలు. గతంలో కూడా ఇలానే భూములను అక్రమంగా ఆక్రమించిన విషయం అందరికీ తెలిసిందే.మున్సిపల్ కమిషనర్ ఈ భూమికి హౌస్ పర్మిషన్ ఇవ్వలేమఅని మాకు వ్రాతపూర్వకంగా తెలియజేసినప్పటికీ, అదే భూమిపై ఆ వ్యక్తికి ఎలా హౌస్ పర్మిషన్ ఇచ్చారో అధికారులు స్పష్టత ఇవ్వాలి అని అన్నారు.తన తల్లి పేరు మీద ఉన్న పాత ఇంటి నంబర్‌ను, కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి అక్రమంగా మార్చించుకున్నాడు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధం.వేరే భూమిని చూపిస్తూ అక్రమ నిర్మాణంబండ్లబాట పేరుతో వేరే భూమిని చూపిస్తూ మా భూమిపై అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు.మా భూమి కోసం పోరాడుతున్న మమ్మల్ని రోడ్డుపై పడేలా చేసి, కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు.న్యాయం కోసం వెనకడుగు వేయంతప్పు చేయనప్పుడు కేసులకు భయపడాల్సిన అవసరం లేదు. న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడుతాం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ప్రజల ముందు నిలబెట్టే వరకు వెనకడుగు వేయం. అధికారులను ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాం.ఇట్టి మీడియా సమావేశంలో పందిళ్ళ శంకర్,పందిళ్ళ మురళి,పందిళ్ళ రామా దేవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్



కరీంనగర్/హుజూరాబాద్/ఫిబ్రవరి 01/ అక్షరం న్యూస్:

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతుంది.దీనికోసం అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది.దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు పొనగంటి మధు,అతని 100 మంది అనుచరులతో బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.గడిచిన రెండు ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఆదరణ లేదని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఇదే జరుగుతుందని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పసుపులేటి వెంకటేశ్వర్లు కి ఘన నివాళి అర్పించిన... వీరబాబు ముదిరాజ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ నూతనకల్ గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన దశదినకర్మ కార్యక్రమం వారి నివాసంలో నిర్వహించారు. వెంకటేశ్వర్లు కి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి ముఖ్య అనుచరుడు నూతనకల్ ఆరో వార్డు సభ్యులు వీరబాబు ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి ప్రభాకర్, నరేష్, ప్రసాద్, తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## నేడు ఏదులాపురంలో మంత్రి పొంగులేటి రోడ్ షో

- **మధ్యాహ్నం 3 గంటల నుంచి 2, 22, 23, 24, 26, 27 వార్డుల్లో పర్యటన..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1 (అక్షరం న్యూస్)

ఏదులాపురం : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం (నేడు) ఏదులాపురం మున్సిపాలిటీలో రోడ్ షో నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించనున్నారు. ఆయా వార్డుల ప్రధాన కూడళ్లలో జరిగే రోడ్ షోల ద్వారా అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఆయన ప్రసంగించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, వార్డు ఇన్ చార్జిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం వైభవం



జగిత్యాల/మెట్ పల్లి/ఫిబ్రవరి 1/అక్షరం న్యూస్:

మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల సందడి, వేదమంత్రోచ్ఛారణల మధ్య కల్యాణ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేనీ రఘు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో మాట్లాడారు. డాక్టర్ రఘుతో పాటు అమందా రాజు, నరేందర్ రెడ్డి, గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బైనా ప్రశాంత్, పెనుకుల అశోక్, రాజేందర్ నాయక్, దివాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్టీ బీ--ఫారమ్‌ల అందజేత



జగిత్యాల / మెట్‌పల్లి/ఫిబ్రవరి 1 / అక్షరం న్యూస్:

తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్, రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్పొరేటర్, మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పోటీ చేస్తున్నారని తెలిపారు. తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఆయా వార్డు సభ్యులకు పార్టీ బీ--ఫారమ్‌లు అందజేస్తున్నామని చెప్పారు. మెట్‌పల్లి పట్టణంలో 7వ వార్డు నుంచి జోరిగే రజిత, 8వ వార్డు నుంచి క్యాతం లావణ్య అనే ఇద్దరు మహిళా అభ్యర్థులు పోటీకి దిగారని, వారు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యాయని అన్నారు. పార్టీ నినాదమైన “మనమెంతో -- మనకంత” ప్రజల్లో బలంగా నాటుకుపోయిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు నూతన రాజకీయ ఒరవడికి శ్రీకారం చుట్టి తెలంగాణ రాజ్యాధికార పార్టీని భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో రాజకీయంగా కనుమరుగై, 2028లో బీసీ ముఖ్యమంత్రిగా తీన్మార్ మల్లన్న రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోరిగే శ్రీనివాస్, మెట్‌పల్లి పట్టణ ఉపాధ్యక్షులు మజ్జు, లోకిని రవి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం, ఇతర స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, విస్తృత పరచాలని కోరిన..శ్రీతాళ్ళూరి పంచాక్షరయ్య

- **అధ్యక్షులు తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్టు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 1 (అక్షరం న్యూస్)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం కార్యదర్శి యేగి సూర్యనారాయణకు గౌరవ డాక్టరేట్ సామాజిక సేవలను గుర్తించి వచ్చిన సందర్భంగా డా”ఎస్. ఎల్. కాంతారావు, కో–ఆర్డినేటర్, ఐఆర్ఎస్ భద్రాచలం వారి అధ్యక్షతన అభినందన సభ స్థానిక రెడ్డి సత్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తాళ్ళూరి పంచాక్షరయ్య, అధ్యక్షులు తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్టు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం మరియు ఇతర స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలను అభినందిస్తూ విస్తృత పరిచి సామాజిక సేవలను అభివృద్ధి పరచాలని కోరారు. డా”ఎస్.ఎల్.కాంతారావు ఐఆర??సఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అంధత్వ నివారణ కొరకు కంటి శస్త్ర చికిత్సా శిబిరాలు, క్యాన్సర్ వాధి నివారణ కొరకు నిర్ధారణ శిబిరాలు, సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా రక్తహీనత గుర్తించడం నివారణకు చికిత్స కొరకు ఐఆర్సిఎస్ హాస్పిటల్ అభివృద్ధి పరుస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో గిరిజన సంక్షేమం కొరకు కార్యక్రమాలు ఐఆర్సీఎస్ సభ్యుల సహకారంతో చేపడతామని తెలిపారు. ఐఆర్ సిఎస్ గత 5 సం”లుగా చేపట్టిన కార్యక్రమాలను దృశ్యరూపకంగా ప్రొజెక్టర్పై చూపించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ వాసవి అసోసియేషన్ యుఎస్ఎ వారి సహకారం పట్ల ధన్యవాదములు తెలియజేశారు. సన్మాన గ్రహీత డా”యేగి సూర్యనారాయణ మాట్లాడుతూ తాను ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ పదవీ విరమణ అనంతరం చేపట్టి పాల్గొన్న సేవా కార్యక్రమాల ఫలితమే నాకు ఈ డాక్టరేట్ అని ఆనందం వ్యక్తం చేస్తూ... నా మరణానంతరం నా దేహాన్ని కూడా వైద్య విద్యార్థుల ప్రయోగ పరీక్షలకు ఉపయోగపడటట్లు ఉంటుందని, రెడ్ క్రాస్ సేవలను విస్తృత పరుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు పి. దేశప్ప ప్రోగ్రామ్ చైర్మన్ నిర్వహించగా, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ భద్రాచలం జటాయువు, లయన్స్ క్లబ్ శ్రీరామ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, రోటరీక్లబ్, గ్రీన్ భద్రాద్రి, కెమిస్ట్ ఽ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, కళాభారతి తదితర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మారుతి నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి. రాజారెడ్డి, లయన్ ఎ.జగదీష్, లయన్ కమలా రాజశేఖర్, డా”భాను ప్రసాద్, డా “జి.వి.వి. సుదర్శన్రావు, యశోద రాంబాబు, వాసవిక్లబ్ గవర్నర్ చారుగుళ్ళ శ్రీనివాస్, డా” ఎ.రమేష్ చంద్ర, డా”వి. కామేశ్వరరావు, డా”టి. విజయరావు, డా”సిహెచ్ స్పందన, దా”కృష్ణ ప్రసాద్, లయన్ సిహెచ్. నాగేశ్వరరావు, లయన్ నక్కా వెంకన్న యాదవ్, డా”లయన్ జి. భూపతిరావు, పరిమి సోమశేఖర్, ఆరుద్ర సత్యనారాయణ, అల్లం నాగేశ్వరరావు, సిహెచ్ లలిత, తాంద్ర వెంకటరమణ, వనమా కిరణ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సింహం గుర్తుకు ఓటు వేయండి మార్పుకు శ్రీకారం చుట్టండి

- **కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసిపోయి ప్రజలను మోసం చేస్తున్నాయి**
- **బీసీ బిడ్డ పై అవిశ్వాసం పెట్టిన ఎమ్మెల్యే, ఓసీ బిడ్డ పై ఎందుకు పెట్టలేదు..**
- **26 మంది అభ్యర్థులను ప్రకటించిన ఏఐఎఫ్‌బీ పార్టీ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్**




పెద్దపల్లి టౌన్ ఫ్రిబవరి 01 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపాలిటీలో పోటీచేసే సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించి మార్పుకు శ్రీకారం చుట్టాలని ఏఐఎఫ్‌బీ పార్టీ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ పట్టణ ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఐఎఫ్‌బీ పార్టీ పెద్దపల్లి మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ 26మంది కౌన్సిలర్ టికెట్స్ ఖరారు చేసి ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు అమలు చేయలేని కాంగ్రెస్, ప్రశ్నించలేని బీఆర్ఎస్, బీజేపీలను ఓడించి బుద్ధిచెప్పాలన్నారు. మోసపోతే గోసపడుతామని, ప్రజల పక్షాన ప్రశ్నించే సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు కలిసిపోయి పట్టణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. అధికార పార్టీ చేసే తప్పిదాలను ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీతో ములాఖాత్ ఐన విషయం ప్రజలు గుర్తించాలన్నారు. దీనికి నిదర్శనం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మెన్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టి బీసీ బిడ్డను గద్దె దించారు. కానీ పెద్దపల్లి మున్సిపాలిటీలో మాత్రం మాజీ ఎమ్మెల్యే కొడలు పై ఎందుకు అవిశ్వాసం పెట్టలేదో చెప్పాలన్నారు. వారిందరూ కలిసిపోయారు కాబట్టే ఓసీ బిడ్డ పై అవిశ్వాసం పెట్టలేదన్నా విషయం పట్టణ ప్రజలు గమనించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వైఫల్యాలతో విసుగుచెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రెండు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మోసాలు, అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బుద్దిచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే నిధులు వస్తాయనుకోవద్దని, కేంద్రం, రాష్ట్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాలిటీకి వస్తాయన్నా విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. త్వరలో తెలంగాణ జాగృతి కవితతో పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి మీము చేయబోయే అభివృద్ధి పనులను ప్రకటిస్తామని తెలిపారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలంగాణ జాగృతి తరుపున పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డుల అభ్యర్థులను ప్రకటించారు. 2వ వార్డు నుంచి ములుమూరి కావేరి, 3 నుంచి కుక్క మల్లేష్, 4నుంచి ఆడెపు సుధాకర్, 5నుంచి తాంద్ర మహేష్, 6నుంచి కుంభం సునీతసంతోష్, 8నుంచి కుక్క భారతి, 10నుంచి పెర్కపూజ భాస్కర్, 12నుంచి గులం ఖాజాపాష, 13 నుంచి ఎస్ తిరుమలరావు,14 నుంచి సాబీర్ ఖాన్, 15నుంచి కొలిపాక శ్రీనివాస్, 17 నుంచి కొలిపాక చిరంజీవి, 18నుంచి కొలిపాక సంపత్, 20నుంచి గణపతి నిర్మల, 21 నుంచి బండారి సుమన్‌గౌడ్, 23 నుంచి జడల సురేందర్, 25 నుంచి కుక్క జ్యోతి, 26 కుక్క శ్రావణ్,29 నుంచి వేల్పుల రజిత, 30 నుంచి ముక్సదా బేగం, 32 మర్రిపల్లె జలజసతీష్, 33 నుంచి గంగుల సంధ్యారాణి, 34 నుంచి జమీరుద్దీన్,, 36 నుంచి రయిసా తబస్సుమ్‌లకు టికెట్ కేటాయిస్తూ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ ప్రకటించారు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

- **కరీంనగర్ సీపీ గౌస్ ఆలం పై అవమానకర వ్యాఖ్యలు.**
- **కోరుట్లలో మైనార్టీ నాయకులు ఎస్సై చిరంజీవికి ఫిర్యాదు.**



జగిత్యాల /కోరుట్ల /ఫిబ్రవరి 01/అక్షరం న్యూస్:

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నత పోలీస్ ఐపీఎస్ అధికారిని మతం పేరుతో కించపరిచే వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, శాంతిభద్రతలను కోరుకునే బాధ్యతగల పౌరులు కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఎస్సై చిరంజీవి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వ ఐపీఎస్ అధికారి గౌస్ ఆలంను ఉద్దేశించి కులం పేరుతో ప్రజా సమక్షంలో చేసిన వ్యాఖ్యలు ఒక మతాన్ని అవమానకరంగా కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపించారు ఇలాంటి వ్యాఖ్యలతో రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఇలాంటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఒక ఉన్నత పోలీస్ అధికారిని మాత్రమే కాకుండా మిగతా విధుల్లో ఉన్న పోలీసు అధికారులపై దూకుడుగా ప్రవర్తిస్తూ అసభ్య పదజాలం తో దూషిస్తూ సవాళ్లు విసరడం స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు ఇలాంటి వ్యాఖ్యలు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం మత స్వేచ్ఛ సూత్రాలకు విరుద్ధమని సమాజంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య శాంతిభద్రతలకు తీవ్ర భంగం కలిగించే ప్రమాదం ఉందని ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉన్న వ్యక్తి ఈ స్థాయిలో బాధ్యతారహితంగా వ్యవహరించడం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాలంటే, మత విద్వేషాలు రెచ్చగొట్టి శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన నేరాల కింద హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై తక్షణమే పలు కేసులు నమోదు చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు ఇది కేవలం వ్యక్తిగత అంశం కాదని, సమాజ శాంతి శాసన పాలనకు సంబంధించిన అత్యంత సున్నితమైన విషయమని మైనార్టీ నాయకులు అన్నారు ఈ ఫిర్యాదును అత్యవసరంగా పరిగణించి న్యాయసమ్మత చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ అలా జరగకపోతే, న్యాయం కోసం ప్రజల సమక్షంలో పోరా డుతూ ఉన్నత పోలీస్ అధికారులను,మానవ హక్కుల కమిషన్‌ను,న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తుందని వారన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ సిద్ధికి, ముజీబుర్ రహమాన్,సుజాయిత్ అలీ, ముక్రం బైగ్, జమీల్, మౌలానా ముజాహిద్, ఆమెర్, తారీక్ హాఫీజ్ సజ్జాద్, అమెర్, సాజిద్, విఖస్,రఫీ, బషీరుద్దీన్, మొల్ల మసూద్, మాజీద్ అలీ, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు...

# ఎన్‌టీపీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘంకు భూమి రిజిస్ట్రేషన్ పూర్తి

- **కల్వల రాజమల్లు కుటుంబానికి రేవా కృతజ్ఞతలు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం
ఎన్ టి పి సి. అన్నపూర్ణ కాలనీ సమీపంలో ఉన్న ఒక గుంట స్వంత పట్టా భూమిని ఎన్‌టీపీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు రిటైర్డ్ ఉద్యోగి కల్వల రాజమల్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన భార్య పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో రేవా సభ్యులను తన నివాసానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భూమికి సంబంధించిన పత్రాలను రేవా అధ్యక్షుడు ఆకుల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి సత్తు





ముత్యాలు కు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుమల సురేందర్, దుర్గం నర్సయ్య, కొమ్ము గోపాల్, పోచయ్య, లాలయ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఎన్‌టీపీసీ రేవా అభివృద్ధికి భూమిని అందజేసినందుకు కల్వల రాజమల్లు కుటుంబ సభ్యులకు రేవా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తమ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఉచితంగా భూమి ఇవ్వడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# సింహం గుర్తుకు ఓటు వేయండి మార్పుకు శ్రీకారం చుట్టండి

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసిపోయి ప్రజలను మోసం చేస్తున్నాయి
- బీసీ బిడ్డ పై అవిశ్వాసం పెట్టిన ఎమ్మెల్యే, ఓసీ బిడ్డ పై ఎందుకు పెట్టలేదు..
- 26 మంది అభ్యర్థులను ప్రకటించిన ఏఐఎఫ్‌బీ పార్టీ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్ ఫ్రిబవరి 01 అక్షరం న్యూస్
పెద్దపల్లి మున్సిపాలిటీలో పోటీచేసే సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించి మార్పుకు శ్రీకారం చుట్టాలని ఏఐఎఫ్‌బీ పార్టీ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ పట్టణ ప్రజలను అభ్యర్థించారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఐఎఫ్‌బీ పార్టీ పెద్దపల్లి మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ 26మంది కౌన్సిలర్ టికెట్స్ ఖరారు చేసి ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలు అమలు చేయలేని కాంగ్రెస్, ప్రశ్నించలేని బీఆర్ఎస్, బీజేపీలను ఓడించి బుద్ధిచెప్పాలన్నారు. మోసపోతే గోసపడుతామని, ప్రజల పక్షాన ప్రశ్నించే సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు కలిసిపోయి పట్టణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. అధికార పార్టీ చేసే తప్పిదాలను ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీతో ములాఖాత్ ఐన విషయం ప్రజలు గుర్తించాలన్నారు. దీనికి నిదర్శనం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మెన్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టి బీసీ బిడ్డను గద్దె దించారు. కానీ పెద్దపల్లి మున్సిపాలిటీలో మాత్రం మాజీ ఎమ్మెల్యే కొడలు పై




ఎందుకు అవిశ్వాసం పెట్టలేదో చెప్పాలన్నారు. వారిందరూ కలిసిపోయారు కాబట్టే ఓసీ బిడ్డ పై అవిశ్వాసం పెట్టలేదన్నా విషయం పట్టణ ప్రజలు గమనించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వైఫల్యాలతో విసుగుచెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రెండు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మోసాలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బుద్ధిచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే నిధులు వస్తాయనుకోవద్దని, కేంద్రం, రాష్ట్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాలిటీకి వస్తాయన్నా విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. త్వరలో తెలంగాణ జాగృతి కవితతో పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి మీము చేయబోయే అభివృద్ధి పనులను ప్రకటిస్తామని తెలిపారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలంగాణ జాగృతి తరుపున పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డుల అభ్యర్థులను ప్రకటించారు. 2వ వార్డు నుంచి ములుమూరి కావేరి, 3 నుంచి కుక్క మల్లేష్, 4నుంచి ఆడెపు సుధాకర్, 5నుంచి తాండ్ర మహేష్, 6నుంచి కుంభం సునీతసంతోష్, 8నుంచి కుక్క భారతి, 10నుంచి పెర్కపూజ భాస్కర్, 12నుంచి గులం ఖాజాపాష, 13 నుంచి ఎస్ తిరుమలరావు,14 నుంచి సాబీర్ ఖాన్, 15నుంచి కొలిపాక శ్రీనివాస్, 17 నుంచి కొలిపాక చిరంజీవి, 18నుంచి కొలిపాక సంపత్, 20నుంచి గణపతి నిర్మల, 21 నుంచి బండారి సుమన్‌గౌడ్, 23 నుంచి జడల సురేందర్, 25 నుంచి కుక్క జ్యోతి, 26 కుక్క శ్రావణ్,29 నుంచి వేల్పుల రజిత, 30 నుంచి ముక్సదా బేగం, 32 మర్రిపల్లె జలజసతీష్, 33 నుంచి గంగుల సంధ్యారాణి, 34 నుంచి జమీరుద్దీన్,, 36 నుంచి రయిసా తబస్సుమ్‌లకు టికెట్ కేటాయిస్తూ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ ప్రకటించారు.

# పెద్దపల్లి అభివృద్ధికి రూ.77.50 కోట్లతో పనులు

- **ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి, ఫిబ్రవరి 1:
ప్రజాభీష్టం మేరకు నిజాయితీగా ప్రజాసేవ చేస్తూ పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్ల కాలంలో పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సుమారు రూ.40 కోట్లతో సీసీ రోడ్లు, మురికి కాలువలు, మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని వెల్లడించారు. పట్టణ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో పాత వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడంతో పాటు, చందపల్లి డబుల్ బెడ్ రూం ప్రాంతంలో మరో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

రూ.62.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించామని, అదనంగా మరో రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయించామని చెప్పారు. మొత్తంగా పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రూ.77.50 కోట్లతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణకు రూ.7.5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఇండోర్ బ్యాడ్మింటన్ షటిల్ స్టేడియం ఏర్పాటుకు డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.2.5 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

రూ.80 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. బైపాస్ నిర్మాణానికి మరో రూ.70 కోట్లు అవసరమని, వాటిని కూడా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ



ఆసుపత్రిని విస్తరించి ఆధునీకరించామని, 50 పడకల నుంచి 100 పడకలకు విస్తరించి ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు.

బస్ డిపో నిర్మాణానికి 4 ఎకరాల 32 గుంటల స్థలాన్ని కేటాయించి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే రాఘవాపూర్‌కు 5 కిలోమీటర్ల దూరంలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి రూ.80 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

అభివృద్ధి కొనసాగాలంటే అధికార పార్టీ అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపించాలని, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు.

కాంగ్రెస్ మున్సిపల్ అభ్యర్థుల ప్రకటన

ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 33 వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రకటించారు.

వార్డు వారీగా అభ్యర్థులు:

1-- పూరేళ్ల శైలజ, 2-- లక్ష్మి పస్తం, 3-- మొలగూరి కమల్, 4-- కొమ్ము సుధాకర్, 5-- గుజ్జుల కుమారస్వామి, 6-- కట్ట పద్మావతి, 7-- ఈర్ల స్వరూప, 8-- ఎరుకల కల్పన, 10-- అక్కెపల్లి సుజాత, 11-- అనూష పూదరి, 12-- దొడ్డుపల్లి జగదీష్, 13-- పా గల శ్రీకాంత్, 14-- మహమ్మద్ అస్లాం పర్వేజ్, 15-- నేతెట్ల కొమురయ్య, 16-- నంసాని శ్రీనివాస్, 17-- తోట ఫణీందర్, 18-- భూతగడ్డ సంపత్, 19-- నల్లాల పద్మ, 20-- బండి రమ్యకృష్ణ, 21-- నుగిళ్ల మల్లయ్య, 22-- ఉప్పు స్వరూప, 23-- తాడూరి శ్రీమన్నారాయణ, 24-- కొట్టే స్వరూప, 26-- సూది మల్ల అమ్రేష్, 27-- ఉనుకొండ సరస్వతి, 28-- తూముల లత, 29-- ఇల్లందుల రజని, 30-- సాజిదాబాను, 31-- మంథని నర్సింగ్, 32-- తిర్రి శ్రీలత, 33-- భూతగడ్డ స్వప్న, 35-- దేవనంది రమాదేవి, 36-- ముస్కాన్ నాజ్.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఆర్పి పార్టీ 7వ వార్డు అభ్యర్థికి మేదరి సంఘం మద్దతు...



జగిత్యాల / మెట్ పల్లి /ఫిబ్రవరి 1(అక్షరం న్యూస్ ):
మున్సిపల్ 7వ వార్డు అభ్యర్థిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున పోటీచేస్తున్న జోరిగే రజితకు మెట్ పల్లి మేదరి(మహేంద్ర) కుల సంఘసభ్యులు తమ పూర్తి మద్దతూ తెలిపారు. బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ కులాల అభివృద్ధి ఒక్క తీన్మార్ మల్లన్నతోనే సాధ్యమని, మన రాజ్యాధికారం కోసం ఉద్యమమే సాగిస్తున్న తీన్మార్ మల్లన్న అడుగుజాడల్లో నడుస్తూ మేదరి కులం అభివృద్ధిలో నిరంతరం కృషి చేస్తామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, మెట్ పల్లి మున్సిపల్ 7వ వార్డు అభ్యర్థి జోరిగే రజిత హామి ఇవ్వడం జరిగిందన్నారు. సంఘ భవనం ఏర్పటుకు పూర్తి మద్దతు తెల్పుతూన్నట్లు ప్రకటించారు.తమకు మద్దతు తెలిపిన సంఘసభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు జోరిగే రజిత తెలిపారు.ఈ కార్యక్రమంలో మేదరి సంఘం అధ్యక్షులు మాదా నగేష్, ఉపాధ్యక్షులు చిలివేరి రాజేందర్, ఎనుగందుల బాలయ్య,గాంధారి జగన్,మాధ నర్సయ్య,జోరిగే గంగారాం, జోరిగే శ్రీనివాస్,మాధ స్వామి,ఎనుగందుల అంజయ్య,ఎనుగందుల రాజేందర్, పిల్లి గణేష్, సూరినీడా సందీప్,జోరిగే శ్రీనివాస్(జర్నలిస్ట్) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి

- చేసిన పనులను గుర్తించి ఆశీర్వదించండి
- సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- భారీ ర్యాలీతో కొలిపాక చిరంజీవి ప్రచారం



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 01 అక్షరం న్యూస్
నేను చేసిన అభివృద్ధి పనులే నన్ను గెలిపిస్తాయి అని 17 వ వార్డు కౌన్సిలర్ గా ప్రజాసేవ చేయడంలో ఎక్కడ వెనుకడుగు వేయలేదన్నారు కొలిపాక చిరంజీవి. పెద్దపల్లి పట్టణంలోని 17 వార్డులో ఆదివారం రోజున భారీ ర్యాలీతో ప్రచారం నిర్వహించారు ఈ సందర్బంగా కొలిపాక చిరంజీవి మాట్లాడుతూ. ప్రజలకు సేవ చేయడమే తృప్తినిస్తుందని పాలకునిగా కాదు ప్రజా సేవకునిగా ఉంటానని అన్నారు ప్రభుత్వం సహకరించకున్న సొంత డబ్బులతో సీసీ రోడ్ అనేక కార్యక్రమలు చేయడం జరిగింది అని తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానని భరోసానిచ్చారు. జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ లో సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కొలిపాక చిరంజీవి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మత్య శాఖ చెర్మన్ కొలిపాక నర్సయ్య. మోటం ఆశాలు శంకర్. బంగ్లా రాజేశం. పోలుదసారి రాజయ్య. చీకట్ల బీమరాజు. కొలిపాక సతీష్. పెద్దమ్మనగర్ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కొండా సురేఖను శాలువాతో సన్మానించిన రాష్ట్ర యువజన నాయకులు నంబూరి ఓంకార్ కార్తీక్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1/ వైరా (అక్షరం న్యూస్)
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో సమావేశంలో భాగంగా ఎన్‌వీఎస్ గార్డెన్ నందు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు, ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైరా ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నంబూరి ఓంకార్ కార్తీక్ మర్యాద పూర్వకంగా కలిసి మంత్రికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన.. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1/వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం పార్లమెంటరీ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ కి ఘన స్వాగతం జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ పలికారు. ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర హస్త కళ చైర్మన్ నాయుడు సత్యం , నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , రంగ జనార్దన్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, ముళ్లపాటి సీతారాములు ,కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొక్కలగుట్ట గాంధారి ఖిల్లాలో మైసమ్మ జాతర

- ఆదివాసీ సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు భారీగా తరలివచ్చిన భక్తులు





మంచిర్యాల జిల్లా /మందమర్రి /ఫిబ్రవరి 1 /అక్షరం న్యూస్-

మందమర్రి మండలం బొక్కలగుట్ట గాంధారి ఖిల్లాలో మైసమ్మ తల్లి జాతరను ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయక్ పోడ్ కుల పెద్దలు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీ నాయక్ పోడ్‌లు, భక్తులు, ప్రజలు జాతరకు తరలివచ్చారు. మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రజలు మొక్కులు చెల్లించుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా గాంధారి ఖిల్లా పరిసర ప్రాంతాలు ప్రజలు, భక్తులతో కిటకిటలాడాయి. జీడికోటలో ఏర్పాటు చేసిన దర్బార్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు ఐటీడీఏ అధికారులు, ఆదివాసీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని నాయకులు పేర్కొన్నారు.


## మంత్రి కొండా సురేఖను సన్మానించిన వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 1 /వైరా (అక్షరం న్యూస్) ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఎలక్షన్ సన్నాక సమావేశానికి విచ్చేసి న ఖమ్మం జిల్లా మున్సిపాలిటీ ఎలక్షన్ ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించిన వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ల గంగారావు .



# గాంధారి ఖిల్లాను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



మంచిర్యాల జిల్లా /మందమర్రి /ఫిబ్రవరి 1/అక్షరం న్యూస్-

చారిత్రాత్మక గాంధారి ఖిల్లాను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఆదివారం నిర్వహించిన గాంధారి మైసమ్మ జాతర--2026 ఉత్సవాల్లో ఆయన పాల్గొని మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, గత ప్రభుత్వ హయాంలో గాంధారి ఖిల్లా అభివృద్ధి కోసం చేపట్టిన పనులతో పాటు భవిష్యత్తులో అమలు చేయాల్సిన ప్రణాళికలను వివరించారు. గత కొన్నేళ్లుగా గాంధారి ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు బాల్క సుమన్ తెలిపారు. బొక్కలగుట్ట వాగుపై రూ.3.24 కోట్లతో బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ నిర్మించి నీటి సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. భక్తుల రాకపోకల సౌలభ్యం కోసం రూ.2 కోట్లతో బీటీ రోడ్లను పూర్తిచేశామని తెలిపారు. జాతర ప్రాంగణంలో రూ.13 లక్షలతో స్టేజ్ నిర్మాణం, రూ.7 లక్షలతో చెట్ల చుట్టూ భక్తులు కూర్చునేందుకు గద్దెలు, లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. భవిష్యత్తులో గాంధారి ఖిల్లాను కేవలం జాతర సమయంలోనే కాకుండా ఏడాది పొడవునా పర్యాటకులు సందర్శించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. గాంధారి వనాన్ని శిల్పారామం తరహాలో అభివృద్ధి చేయడానికి 'కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్'గా రూ.10 కోట్లు కేటాయించాల్సిందిగా అసెంబ్లీలో ప్రస్తావించామని గుర్తు చేశారు. అలాగే పారిపెల్లి కాలభైరవ క్షేత్ర అభివృద్ధికి రూ.10 కోట్లు, వేలాల గట్టు మల్లన్న దేవాలయ అభివృద్ధికి రూ.25 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యాటకుల కోసం హరిత హోటల్స్, కాటేజీలు నిర్మించేలా కూడా రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో తాము మంజూరు చేసిన అభివృద్ధి పనులను పక్కన పెట్టడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కేసీఆర్ నాయకత్వంలో గాంధారి ఖిల్లా పరిసర ప్రాంతాన్ని అద్భుతమైన పర్యాటక హబ్‌గా మార్చుతామని భక్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు, స్థానిక ప్రజలు, ఆదివాసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిట్టీ మల్లయ్య వర్ధంతికి హాజరైన రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం ఎరుల కర్మాగారం ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు, దివంగత మిట్టీ మల్లయ్య వర్ధంతి సందర్భంగా గౌతమి నగర్ ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి, చిత్రపటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మిట్టీ మల్లయ్య సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బెంద్రం రాజిరెడ్డి, పెగడపల్లి రమేష్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొని దివంగత మిట్టీ మల్లయ్య సేవలను స్మరించుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి తాత్కాలిక రద్దు: జిల్లా కలెక్టర్ కే. హరిత



కుమురంభీం ఆసిఫాబాద్ /ఆసిఫాబాద్ /ఫిబ్రవరి 1 /అక్షరం న్యూస్-

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026ను దృష్టిలో ఉంచుకుని ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి నిర్వహించే తేదీల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అన్నదాతకు బడ్జెట్' భరోసా-సాగు రంగానికి కేంద్రం పెద్దపీట

**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 01 (అక్షరం న్యూస్ )

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పూర్తి భరోసా కల్పించేలా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 2013-14లో కేవలం 21,933 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, నేడు సుమారు ఎనిమిదింతలు పెరిగి 1.62 లక్షల కోట్లకు చేరడం శుభపరిణామం అని అన్నారు. తెలంగాణ పత్తికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ప్రత్యేక 'టెక్స్‌టైల్ క్రాప్ మిషన్'ను ప్రకటించడం, రాష్ట్రంలో కొత్తగా క్వాలిటీ టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటు కు పూనుకోవడం అభినందనీయం. నూనెగింజల జాతీయ మిషన్ కింద తెలంగాణలోని ఆయిల్ పామ్ తోటలకు భారీగా సబ్సిడీలు అందనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ సోయాబీన్ సాగుకు కూడా ఊతం అందనుందని,ఖమ్మం, వరంగల్ మిర్చి రైతులకు, నిజామాబాద్ పసుపు రైతులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఎగుమతి చేసుకునేలా అగ్రి ఎక్స్‌పోర్ట్ జోన్ లకు నిధుల కేటాయింపు జరిగిందని, హైదరాబాద్‌లోని ఐఐఎంఆర్ కు నిధుల పెంపు ద్వారా తెలంగాణ చిరుధాన్యాల 'శ్రీ అన్న' సాగులో దేశానికే దిక్సూచిగా మారనుంది. డిజిటల్ వ్యవసాయం: 60 లక్షల మంది రైతులకు డిజిటల్ నమోదు ద్వారా పట్టా రైతులతో పాటు కౌలు రైతులకు కూడా సులభంగా రుణాలు అందనున్నాయని కృష్ణా రెడ్డి అన్నారు.

## వికాసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి**



పెద్దపల్లి ప్రతినిధి ఫ్రిబవరి 01 అక్షరం న్యూస్;

2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉందని జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు ముఖ్యమైన కర్తవ్యాలతో 'బడ్జెట్--2026'ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారన్నారు. 2014లో కేవలం రూ. 2 లక్షల కోట్లు ఉన్న మౌలిక వసతుల బడ్జెట్‌ను 2026లో మౌలిక వసతుల కోసం రూ.12.2 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.62,671 కోట్ల రూపాయలు కేటాయించి.. రైతన్నకు వెన్నుదన్నుగా మోదీ ప్రభుత్వం నిలిచిందన్నారు. పర్యావరణహిత, అత్యాధునిక ప్రయాణ వ్యవస్థలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో బడ్జెట్‌లో 3 హైస్పీడ్ రైల్వే కారిడార్లను తెలంగాణకు కేటాయించడం జరిగిందన్నారు. స్వావలంబన మరియు అభివృద్ధి చెందని భారతదేశం కేవలం నినాదం కాదని, ప్రభుత్వ సంకల్పం అని బడ్జెట్ నిరూపించిదన్నారు. ఈ బడ్జెట్ ప్రతి రంగానికి, ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడానికి స్పష్టమైన బ్లూప్రింట్‌ను అందించిందన్నారు. అన్ని వర్గాలకు లాభం చేకూరే విధంగా పట్టణ ప్రగతికి సోపానంగా ప్రవేశపెట్టిన నరేంద్ర మోదీ మరియు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ధన్యవాదాలు తెలియచేశారు.

## భారత్‌తో మ్యాచ్ ఆడం.. తేల్చి చెప్పిన పాక్




కరాచీ : బంగ్లాదేశ్‌ను టీ20 ప్రపంచకప్ నుంచి బహిష్కరించినందుకు నిరసనగా టోర్నీ నుంచి బాయ్‌కాట్ చేస్తామని బెదిరింపులకు దిగిన పాకిస్థాన్.. అంత సాహసం చేయనప్పటికీ ఐసీసీకి మాత్రం ఝలక్ ఇచ్చింది. గ్రూప్ దశలో భారత్‌తో ఫిబ్రవరి 15న జరగాల్సిన తమ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు పాకిస్థాన్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో 'ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఆడేందుకు పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. కానీ ఈనెల 15న భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌కు మాత్రం మా జట్టు బరిలోకి దిగదు' అని పేర్కొంది. టోర్నీలో అత్యంత ఆకర్షణ ఉన్న మ్యాచ్‌ల్లో ఒకటైన దాయాదుల పోరు జరుగకపోవడం ఆర్థికపరంగా బ్రాడ్‌కాస్టర్లతో పాటు ఐసీసీకి భారీ ఎదురుదెబ్బే! అయితే గ్రూప్ దశలో టీమ్‌ఇండియాతో మ్యాచ్‌ను బహిష్కరించిన పాక్.. నాకౌట్ దశలో ఎదుర్కోవాల్సి వస్తే ఏం చేస్తుందన్నదానిపై మాత్రం స్పష్టత లేదు. పాక్ గనుక ఇదే నిర్ణయంపై కట్టుబడి ఉంటే భారత్.. కొలంబో వెళ్లాల్సిన అవసరం ఉండకపోగా అదనంగా మ్యాచ్ ఆడకుండానే పాయింట్లు కూడా జమ అవుతాయి.




## వరల్డ్‌కప్ బరిలో స్కాట్లాండ్, ఐర్లాండ్.. ఆ పన్నెండు జట్లు ఇవే..!

మహిళల టీ20 ప్రపంచకప్ బెర్తులు ఖరారయ్యాయి. క్వాలిఫయర్స్‌లో సత్తా చాటిన స్కాట్లాండ్ (ూఎశేశ్రీఖఅఎ) మెగా టోర్నీకి అర్హత సాధించింది. సూపర్ సిక్స్ మ్యాచ్‌లో యూనైటెడ్ స్టేట్స్(ఖూూ)ను ఓడించి కీలక పాయింట్లు సంపాదించింది. వరల్డ్‌కప్ బరిలోకి దిగనున్న చివరి జట్టుగా స్కాట్లాండ్ నిలిచింది. అంతకుముందు మరో మ్యాచ్‌లో థాయ్‌లాండ్‌ను మట్టికరిపించిన ఐర్లాండ్ ప్రపంచకప్ బెర్తు కైవసం చేసుకుంది. ఈ ఏడాది జూన్ -- జూలై మధ్య ఇంగ్లండ్, వేల్స్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ జరుగనుంది. మొత్తం ఈసారి 12 జట్లు వరల్డ్‌కప్ కోసం పోటీపడనున్నాయి. గత సీజన్‌లో టాప్-5లో నిలిచిన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ అర్హత సాధించాయి. ర్యాంకింగ్స్ ఆధారంగా శ్రీలంక, పాకిస్థాన్ బెర్తు పట్టేయగా.. గ్లోబల్ క్వాలిఫయర్స్ ఆధారంగా బంగ్లాదేశ్, ఐర్లాండ్, నమీబియా, స్కాట్లాండ్ టీ20 వరల్డ్‌కప్ బరిలో నిలిచాయి.




## ఆసియా కప్ హీరో ఆగయా..

### ఆ ఇద్దరిలో బెంచ్‌పై ఉండేది ఎవరు..?

ప్రపంచకప్ సన్నాహక సిరీస్‌లో దుమ్మురేపిన భారత జట్టుకు మరో గుడ్‌న్యూస్. సర్జరీ కారణంగా న్యూజిలాండ్ సిరీస్‌కు దూరమైన తిలక్ వర్మ మళ్లీ జట్టుతో కలువబోతున్నాడు. నెలకు పైగా క్రికెట్ ఆడని అతడు వరల్డ్‌కప్ వామప్ మ్యాచ్‌లో ఆడనునున్నాడు. ఈ యంగ్‌స్టర్‌కు ఆదివారం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్లియరెన్స్ ఇచ్చింది. దాంతో.. ముంబైలో జట్టుతో కలువనున్న అతడు వామప్ మ్యాచ్‌లో ఆడేందుకు సిద్దమవుతున్నాడు. తిలక్ రాకతో టీమిండియా కూర్పు ఆసక్తికరంగా మారనుంది.

విజయ్ హజారే ట్రోఫీలో గాయపడిన తిలక్ వర్మకు 'టెస్టిక్యులార్ సర్జరీ' తర్వాత విశ్రాంతి తీసుకున్నాడు. చిన్న ఆపరేషనే అయినప్పటికీ వైద్యుల సూచన మేరకు తిలక్‌ను న్యూజిలాండ్ టీ20 సిరీస్‌లో ఆడించలేదు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకున్న అతడు.. ఫిట్‌నెస్ సాధిండంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దాంతో.. వరల్డ్‌కప్ సన్నద్ధతలో భాగంగా వామప్ మ్యాచ్ ఆడనున్నాడు. అంతకంటే ముందు డీవై పాటిల్ స్టేడియంలో ఫిబ్రవరి 2న ఇండియా ఏ, యూఎస్ ఏ మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడు. అనంతరం ఫిబ్రవరి 4న దక్షిణాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లోనూ ఈ చిచ్చరపిడుగు ఆడే అవకాశముంది.

**ఇషాన్, శాంసన్.. ఇద్దరిలో ఎవరు?**

న్యూజిలాండ్‌తో ముగిసిన పొట్టి సిరీస్‌లో ఇషాన్ కిషన్(×ంష్ట్రుఅ ఖఅంష్ట్రుఅ) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తిలక్ వర్మ స్థానంలో క్రీజులోకి వచ్చిన ఈ లెఫ్ట్ హ్యాండర్ మెరుపు ఇన్నింగ్స్‌లతో కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. త్రివేండ్రంతో తన విధ్వంసం డోసు పెంచిన ఇషాన్ 42 బంతుల్లోనే శతకంతో రెచ్చిపోయాడు. మరోవైపు ఓపెనర్ సంజూ శాంసన్ 6 పరుగులతో నిరాశపరిచాడు. ఐదు మ్యాచుల్లో సంజూ టాప్ స్కోర్ 24 మాత్రమే.

## క్రీడా పరికరాల తయారీకి రూ.500 కోట్లు.. నాడా, ఖేలో ఇండియాకు భారీ కోతలు..!

వార్షిక బడ్జెట్‌లో క్రీడా రంగానికి ఊతమిస్తూనే.. కీలకమైన వాటికి నిధులు తగ్గించింది కేంద్రం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (చీఅతీఖ్శ్రీఖ రాఙ్ఖుతీఖుఖఅ) బడ్జెట్‌లో క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకంటున్నామని చెబుతూ క్రీడా పరికరాలు, వస్తువుల తయారీకి రూ.500 కోట్లు కేటాయించారు. దేశంలో క్రీడల అభివృద్ధికి ఇంత భారీ మొత్తం నిధులు ఇవ్వాలని నిర్ణయించడం ఇదే మొదటిసారి. అయితే.. జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ)కు మాత్రం రూ.3 కోట్లు, ఖేలో ఇండియా కార్యక్రమానికి సైతం రూ.36 కోట్లు కోత విధించారు.



ఫిబ్రవరి 1 ఆదివారం మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. క్రీడలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పిన నిర్మల పరికరాల తయారీకి రూ.500 కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. క్రీడా పరికరాలు, వస్తువుల తయారీకి ఊతమిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. 'మేకిన్ ఇండియా ' ద్వారా క్రీడా వస్తువుల తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు ఉపకరించేలా నిధులు కేటాయించామని నిర్మల వెల్లడించారు.

## హైదరాబాద్ మ్యాచ్ డ్రా



హైదరాబాద్, ఆట ప్రతినిధి : రంజీ ట్రోఫీలో తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌ను హైదరాబాద్ డ్రా గా ముగించింది. జింఖానా గ్రౌండ్స్‌లో జరిగిన ఎలైట్ గ్రూప్ 'డి' మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో ఛత్తీస్‌గఢ్ పోరాటపటిమతో ఆతిథ్య జట్టుకు నిరాశ తప్పలేదు. రెండో ఇన్నింగ్స్‌లో నాలుగో రోజు 100/2తో ఆట ఆరంభించిన ఛత్తీస్‌గఢ్‌కు సారథి అమన్‌దీప్ (176 నాటౌట్) వీరోచిత శతకంతో 411/8 స్కోరు చేసింది.పదో నెంబర్ బ్యాటర్ దేవ్ ఆదిత్య సింగ్ (79బి)తో కలిసి అమన్‌దీప్.. పదో వికెట్‌కు 260 బంతుల్లో 193 రన్స్ జతచేయడం విశేషం. కాగా గ్రూప్ 'ఏ'లో జార్ఖండ్‌తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానం సాధించిన ఆంధ్ర క్వార్టర్స్‌కు అర్హత సాధించాయి.




## ఢిల్లీదే మూడో స్థానం

వడోదర : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఆఖరిదాకా ఉత్కంఠ రేపిన మూడో స్థానాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. ఆదివారం ఇక్కడ యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ.. 5 వికెట్ల తేడాతో గెలిచి నాకౌట్‌కు అర్హత సాధించింది. స్వల్ప ఛేదనలో క్యాపిటల్స్ తడబడినా మధ్య ఓవర్లలో లారా వోల్వార్ట్ (47) ఆఖర్లో కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (18 బంతుల్లో 34బి, 5 ఫోర్లు) సంయమనంతో ఆడి ఆ జట్టును విజయతీరాలకు చేర్చారు. లక్ష్యాన్ని ఢిల్లీ 18.4 ఓవర్లలో పూర్తిచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన యూపీ.. 20 ఓవర్లకు 122/8కే పరిమితమైంది. దీప్తి శర్మ (24) టాప్ స్కోరర్ కాగా ఆల్‌రౌండర్ శిఖా పాండే (23బి) ఫర్వాలేదనిపించింది. ఢిల్లీ విజయంతో వారియర్స్‌తో పాటు డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ కూడా లీగ్ దశలోనే ఇంటిబాట పట్టాయి. మంగళవారం జరుగబోయే ఎలిమినేటర్‌లో ఢిల్లీ.. గుజరాత్‌ను ఢీకొననుంది.

## సెమీస్‌కు యువ భారత్..

### సూపర్ సిక్స్ మ్యాచ్‌లో పాక్‌పై జయభేరి




బులవాయొ : ఐసీసీ అండర్-19 వన్డే ప్రపంచకప్‌లో యువ భారత జట్టు సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. సూపర్ సిక్స్ గ్రూప్-డీలో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్.. 58 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థిని చిత్తుచేసి ఇటీవల ఆసియా కప్ ఫైనల్‌లో ఆ జట్టు చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై బ్యాట్‌తో మోస్తరు స్కోరు చేసినప్పటికీ బంతితో దాయాదిని మట్టికరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత అండర్ -19 జట్టు.. 49.5 ఓవర్లలో 252 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లు కట్టడిచేసినా వేదాంత్ త్రివేది (98 బంతుల్లో 68, 2 ఫోర్లు, 1 సిక్స్), కన్షిక్ చౌహాన్ (35) భారత్‌ను ఆదుకున్నారు. ఛేదనలో పాకిస్థాన్.. లక్ష్యాన్ని 33.3 ఓవర్లలోనే ఛేదిస్తేనే సెమీస్‌కు అర్హత సాధించే అవకాశం ఉండగా భారత బౌలర్లు కట్టడిచేయడంతో ఆ జట్టు సెమీస్ ఛాన్స్‌తో పాటు మ్యాచ్‌నూ కోల్పోయింది. 31 ఓవర్లకు 151/3గా ఉన్న పాక్.. ఆ తర్వాత 40 పరుగులకే కుప్పకూలి (46.2 ఓవర్లలో 194 రన్స్‌కు ఆలౌట్) ఓటమిని మూటగట్టుకుంది. ఖిలాన్ పటేల్ (3/35), అయూశ్ మాత్రె (3/21) మెరిశారు. సెమీస్‌లో భారత్.. అఫ్ఘానిస్థాన్‌తో ఆడనుండగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

## దేవికకు టైటిల్.. థాయ్‌లాండ్ మాస్టర్స్ కైవసం

బ్యాంకాక్ : యువ భారత షట్లర్ దేవిక షగ్ బీడబ్ల్యూఎఫ్ థాయ్‌లాండ్ మాస్టర్స్ 300 టోర్నీలో సంచలన ప్రదర్శనతో సత్తాచాటింది. ఈ 20 ఏండ్ల హర్యానా అమ్మాయి మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో దేవిక.. 21-8, 6-3తో మలేషియా షట్లర్ గోజిన్ వీపై గెలిచి తన కెరీర్‌లో తొలిసారి బీడబ్ల్యూఎఫ్ 300 టైటిల్‌ను గెలుచుకుంది. తద్వారా గతంలో ఈ ఘనత సాధించిన పీవీ సింధు, సైనా నెహ్వాల్ తర్వాత మూడో స్థానంలో నిలిచింది. తొలి గేమ్‌లోనే దేవిక జోరు ముందు తేలిపోయిన మలేషియా అమ్మాయి.. రెండే గేమ్ ఆరంభంలోనే గాయం కారణంగా ఆట నుంచి తప్పుకుంది.



## శ్రీవారితో పెట్టుకుంటే ఈ జన్మలోనే అనుభవిస్తారు

**తిరుమలలో మహాపాపం చేసి..కప్పిపుచ్చుకోవడానికి నాపైనే తిరిగి దాడి**

**కుప్పంలో మీడియాతో చంద్రబాబు**

కుప్పం/శాంతిపురం, ఫిబ్రవరి 1 తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామితో పెట్టుకుంటే ఈ జన్మలోనే అనుభవిస్తారని సీఎం చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో మూడ్రోజుల పర్యటన ముగించుకున్న ఆయన.. చివరి రోజు ఆదివారం కుప్పంలో మీడియాతో మాట్లాడారు. 'తిరుమల పవిత్రతను కాపాడి, ప్రక్షాళన చేసేందుకు శ్యామలరావును ఈవోగా పంపాం. అప్పుడే ఆయన నేషనల్ డెయిరీ డెవల్‌పమెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ) నివేదిక అడిగారు. కల్తీ నెయ్యిపై దాని నివేదిక వచ్చాకే మాట్లాడాను. జంతు కొవ్వులు ఉన్నాయని, కల్తీ చేశారని అప్పుడే చెప్పాను. నేను మాట్లాడాక నానా యాగీ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లారు. కల్తీ నెయ్యి ఘటనలో దర్యాప్తు కోసం సిట్ వేస్తే.. నేను క్షమాపణలు చెప్పాలంటున్నారు. వాళ్లను ఏమనాలి? వైసీపీ నేతల ప్రవర్తనకు ఇదొక ఉదాహరణ. తిరుమలలో అపచారం, మహాపాపం చేసి.. దానిని కప్పిపుచ్చుకోవడానికి నాపైనే తిరిగి దాడి చేస్తున్నారు. వాళ్ల చర్యలు స్వామిని బజారుకీడ్చేలా ఉన్నాయి. శ్రీవారు మా ఇంటి దైవం. నేను నమ్మి ఆరాధించే దైవం. ఆ స్వామి దగ్గర నేను సామాన్య భక్తుడినే. మహాద్వారం గుండా వెళ్లి శ్రీవారిని ఎప్పుడూ దర్శించుకోలేదు. ఆయనతో పెట్టుకుంటే ఈ జన్మలోనే అనుభవిస్తారు' అని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609